RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల్లో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 174 పేజీలు: 08 మంగళవారం09 డిసెంబర్2025



## మూడు జోన్లుగా తెలంగాణ..

ప్రజా గొంతుక డెస్క్ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సదస్సులో సీఎం రేవంత్ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని.. 2047 లక్ష్యాలు టార్గెట్‌గా ముందుకెళు_న్నామని తెలిపారు.టార్గెట్ పెద్దదే. కానీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం ఉంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని చేరుకుంటాం. సోనియాగాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో తెలంగాణ కల సాకారమైంది. దేశ జనాభాలో మనం 2.9 శాతమే ఉన్నాం. కానీ దేశానికి 5 శాతం ఆదాయం ఇస్తున్నాం. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా వీటిని పిలుస్తున్నాం.చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ మారు ఆదర్శమని" సీఎం రేవంత్ అన్నారు.



## తొలి రోజే భారీ పెట్టుబడులు..



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్, తొలిరోజే సిక్స్.. రూ. లక్ష కోట్ల పెట్టబడికి 'ట్రంప్' కంపెనీ రెడీ నిర్ణీత లక్ష్యాలు నిర్ధశియిచుకొని తెలంగాణ రాష్ట్రం ముయిదుకెళ్తోయిదని గముర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.మాది.. స్థిరమైన, పారదర్శక ప్రుభుత్వం అన్నారు.ట్రయిప్ మీడియా టెక్నాలజీస్ సయిస్థ వచ్చే పదేళ్లలో రూ. లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటియిచియిది.

## గ్లోబల్ సమ్మిట్ కాదు, గోబెల్స్ సమ్మిట్

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు చేశారు. అది గ్లోబల్ సమ్మిట్ కాదు, గోబెల్స్ సమ్మిట్ అంటూ విమర్శించారు. దావోస్‌లో ఏం జరిగిందో, మళ్లీ అదే జరగబోతుంది.యువతకు ఉద్యోగాల కోసం కేసీఆర్ ఆలోచన చేస్తే.. ఆ భూములను తన అనుయాయులకు రేవంత్ రెడ్డి పప్పు బెల్లం మాదిరి పంచిపెడుతున్నాడు. ప్రజల్లో పాటు రేవంత్ రెడ్డి దేవుళ్ళను కూడా మోసం చేశాడు. రేవంత్ రెడ్డి దేవుళ్ళు విధించే శిక్ష నుంచి తప్పించుకోలేరు..అని హరీశ్ రావు పేర్కొన్నారు.




## జీహెచ్ఎంసీ 300 వార్డులు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీ-క్యూర్) వరకు విస్తరించిన జీహెచ్ఎంసీని 300 వార్డులుగా పునర్ నిర్ధారించారు.ఔటర్ రింగ్ రోడ్డు లోపల, ఆవల ఉన్న 20 మునిసిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తూ గత బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో టీ-క్యూర్ వరకు జీహెచ్ఎంసీ పునర్విభజనపై అధికారులు సుదీర్ఘ కసరత్తు చేశారు. 300 వార్డుల ఏర్పాటుతో వార్డుకు ఒకరు చొప్పున 300 మంది కార్పొరేటర్లుగా ఎన్నిక కానున్నారు.



## మావోయిస్టు పార్టీ అగ్రనేత లొంగుబాటు

ప్రజా గొంతుక డెస్క్ మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు రామ్‌ధేర్ రాజ్ సోమవారం లొంగిపోయారు. రామ్‌ధేర్‌తో పాటు మరో 12మంది సాయుధ మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్ సిఎం విష్ణుదేవ్ ముందు లొంగిపోయారు

## జపాన్‌ను వణికించిన భారీ భూకంపం



ప్రజా గొంతుక డెస్క్ జపాన్ ఈశాన్య తీరంలో సోమవారం 7.6 తీవ్రతతో శక్తివంతమైన భూకంపం సంభవించింది. ఈ భూకంపం కేంద్రం అమోరి ప్రిఫెక్చర్ తీరానికి 80 కి.మీ దూరంలో, 50 కి.మీ లోతులో ఉందిభూకంపం తర్వాత అధికారులు సునామీ హెచ్చరిక జారీ చేశారు.




## తెలుగులో కొత్త ఓటీటీ యాప్

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ పార్క్ హాయత్‌లో ఓ ఈవెంట్ నిర్వహించి అధికారికంగా 'చాయ్ షాట్స్' పేరుతో భారతదేశంలోనే తొలి ప్రాంతీయ షార్ట్-సిరీస్ ప్లాట్‌ఫార్మ్, యాప్‌ను లాంచ్ చేశారు.రానా దగ్గుబాటి, మైత్రీ మూవీ మేకర్స్ రవి వంటి సెలబ్రిటీస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హజరయ్యారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం09
డిసెంబర్2025



# ప్రజల సంక్షేమం

నా ధ్యేయం జోరందుకున్న గుగులోతు దేవేందర్ నాయక్ ప్రచారం ప్రజా గొంతుక తెలుగు దిన ప్రత్రిక ప్రతినిధిజి రమేష్ నాయక్చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామంలో బి ఆర్ ఎ స్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దేవేందర్ గారి ప్రచారం ముమ్మరంగా సాగుతోంది ప్రచారంలో భాగంగా ప్రతి ఇంట్లో ఉన్న ఓటర్ అభ్యర్థులను నా గుర్తు ఉంగరం అని ప్రతి గడప కు తెలియజేస్తూ అదే విధంగా యువత కూడా ఆలోచన చెయ్యాలని బి ఆర్ ఎ స్ అభ్యర్థి గుగులోతు దేవేందర్ నాయక్ కోరారు మర్చిపోకుండా నన్ను గెలిపిస్తే ఊరిలో ఉన్న ప్రతి సమస్య కిపరిస్కారంలో ముందుండి నడిపించే బాధ్యత ఇవ్వాలని అలాగే భారీ మెజారిటీ తో గెలిపించాలని గ్రామంలో చిన్న పెద్ద అందరికి రెండు చేతులు జోడించి వేడుకుంటున్నానని తెలిపారుసదా మీ సేవలో మీ ఉరి బిడ్డబి ఆర్ ఎ స్ అభ్యర్థిగుగులోతు దేవేందర్ నాయక్

### కే వి పి ఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున

## ని పరామర్శించిన...... కె వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:08 నల్లగొండ లో ఐకాన్ హాస్పటల్లో ఇటీవల హాట్ స్ట్రోక్ గురై చికిత్స పొందుతున్న కే వి పి ఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున ని పరామర్శించిన కే వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, అరుణ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు



## చాకరిమెట్ల ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు.

రత్నాపూర్ కడెంగారి ఆంజనేయులు. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 08: మెదక్ జిల్లా. శివంపేట మండలం రత్నాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కడెంగారి ఆంజనేయులు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్కల గ్రామ సమీపంలోని గల శ్రీ సహకార ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ గ్రామ పెద్దలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా.



గుల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి బోల్ల శోభ స్వామి. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 08: మెదక్ జిల్లా. శివంపేట మండలం గుండ్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బోల్ల శోభ స్వామి పోటీలో ఉన్నారు. మార్పు జరగాలంటే మార్పు అనే మార్గం వైపు అడుగు వేస్తున్న పట్టుదల ఉన్న నాయకులకి పద్ధతి ఇవ్వండి. పాలకొన్ని కాదు మీ సేవకురాలిగా పని చేస్తా, గ్రామ భవిష్యత్తు మన చేతుల్లో, బీసీ బిడ్డగా ఆశీర్వదించండి. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా, పత్రికా ప్రకటనలో సర్పంచ్ అభ్యర్థి బోల్ల శోభ స్వామి మాట్లాడుతూ తెలిపారు. అవకాశం ఇచ్చి ఆదరించండి అన్ని విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం.

## మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్యంపై అవగాహన సదస్సు





కమీషనర్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలుప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: డిసెంబర్:08నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ కమిషనర్ ఎం.రామదుర్గారెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ మరియు మార్గదర్శకత్వంలో, హాలియా మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బంది అందరికీ మొబైల్ ఎఐ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ఎక్స్‌రే స్క్రీనింగ్ మరియు సమగ్ర ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని ఈ రోజు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎక్స్‌రే పరీక్షలు, టీబీ స్క్రీనింగ్, రక్తపోటు (బి పి), షుగర్ (డయాబెటిస్)తో పాటు ఇతర అవసరమైన వైద్య పరీక్షలను నిర్వహించగా, పరీక్షల్లో ఏవైనా వ్యాధులు నిర్ధారణ అయిన వారికి తక్షణమే అవసరమైన మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ఎం. రామదుర్గారెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యం పరిరక్షించడమే మున్సిపాలిటీ యొక్క ప్రధాన బాధ్యత అని, సిబ్బంది ఆరోగ్యం మెరుగ్గా ఉన్నప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఇటువంటి ఆరోగ్య పరీక్షా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా నిరంతరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మెడికల్ ఆఫీసర్ వి. రామకృష్ణ, సిహెచ్ఓ తావునాయక్, సూపర్వైజర్ పి. వెంకటేశ్వర్లు, ఎం.ఎల్.హెచ్.పీ భారతి, హెల్త్ అసిస్టెంట్లు బి. సైదులు, బి. దయాసాగర్, బి. లక్పతి, టిబి విభాగానికి చెందిన జీవన్, వెంకట్ రెడ్డి, వెంకన్న, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్ఎం .శ్రీలక్ష్మి మరియు ఆశా కార్యకర్తలు సమన్వయంతో సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మున్సిపల్ సిబ్బందిలో ఆరోగ్యంపై అవగాహన పెరగడంతో పాటు, ప్రారంభ దశలోనే వ్యాధులను గుర్తించి చికిత్స అందించడానికి అవకాశం కలిగిందని హాల్య పురపాలక కమిషనర్ ఎం రామదుర్గారెడ్డి తెలిపారు.

### రాజీవ్ నగర్ పంచాయితీ ఆడబిడ్డగా ఒక్క అవకాశం

## ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

### సర్పంచ్ అభ్యర్థి మామిడాల లలితా రాజేశం





ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం రాజీవ్ నగర్ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న మామిడాల లలితా రాజేశం సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు ఓటర్లతో వారు మాట్లాడుతూ ప్రజలు ఆదరించి నన్ను గెలిపిస్తే ఎల్లవేళలా మీ కాలనీ వాసులకు అండగా ఉండి సేవ చేస్తానని సర్పంచిగా ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు. అదేవిధంగా గతములో మేము సర్పంచిగా చేసిన అనుభవం ఉండటంతో మండలంలోనే మన గ్రామ రూపురేఖలు మారుస్తానని తెలిపారు. మీ ఇంటి ఆడపడుచు గా నన్ను ఆశీర్వదించి ఓటేయండి. మీ అందరి చల్లని దీవేనాలే నాకు శ్రీ రామ రక్ష అన్నారు. తాను పోటీలో ఉన్నానని రాజీవ్ నగర్ ప్రజలు పెద్ద మనసుతో అలోచించి ఫుడ్ బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అలాగే రాజీవ్ నగర్ గ్రామపంచాయతీలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశల వారీగా పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టు కుంటానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, గ్రామ అభివృద్ధి కొరకు కట్టుబడి పార్టీలకు అతితంగా తాను పని చేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం నాకు కల్పించాలని కోరినారు.

### ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందేది ఓటు హక్కుతోనే అందరూ బాధ్యతగా ఓటు వినియోగించుకోండి

## మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్






ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా సోమవారం దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సున్నిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్ తో కలిసి కాసిపేట్ దండేపల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించి డీసీపీ మాట్లాడుతూ స్వేచ్ఛగా, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడులు, బెదిరింపులు లేకుండా మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని ప్రజలను ప్రోత్సహించారు. గ్రామాల్లో ఎవరికైనా ఎన్నికల ప్రచారం చేయడానికి పూర్తిగా స్వేచ్ఛ ఉంటుందని శాంతియుత వాతావరణం లో పారదర్శక ఎన్నికల కోసం తగిన బందోబస్తు చర్యలు చేపట్టాలని డీసీపీ పోలీసు అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, భద్రత, సరైన బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని స్పష్టమైన ఆదేశించారు చేశారు. ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందేది ఓటు హక్కుతోనే అందరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణమూర్తి దండేపల్లి ఎస్ ఐ తైహిసినోనుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు భాషకు ప్రధాన్యత ఎక్కడ!!

– తెలుగు అధ్యాపకులు జయరాములు జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం అయిజ మండలం సంకాపురం గ్రామానికి చెందిన తెలుగు అధ్యాపకులు జయరాములు మాట్లా డుతూ.. రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు భాష రాను రాను తెలుగు భాష అంతరించిపోతుందని ఆయన గుర్తు చేశారు. తెలుగు చదువుకున్న ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పదులు వందలు వేలు లక్ష కోటి చదువుకున్న వారు ఉన్నారని తెలియప రిచారు. ఈ మధ్యకాలంలో తెలుగు కను మురుగై పోతుందని మన కళ్ళ ముందర స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు. ఇంకాఎక్కడ తెలుగు భాష కు మాతృభా షకు ప్రధాన్యత భాషకు తెలుగు ప్రజలకు మక్కువ లేకుండా పోయింది అని అధ్యాపకులు అన్నారు. మరల ప్రభుత్వాలు తెలుగు భాషకు ప్రాచుర్యం తీసుకొచ్చి, ప్రతి ఏడాది తెలుగు సమ్మేళనాలు సభలు పెట్టాలి, తెలుగు భాషను అభివృద్ధి పరచాలని ఈ ప్రభుత్వలకు ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.



## మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథిగా విచ్చేశారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుకు న్యూస్ డిసెంబర్/8దర్వాజా (ప్రవేట్) కార్యక్రమంలో పాల్గొన్న అశ్వాపురం మండల కేంద్రంలో. కాంగ్రెస్ పార్టీ నాయకులుతెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా లబ్ధి పొంది ఇంటిని నిర్మించుకుంటున్న అశ్వాపురం మండల ఎస్సీ కాలనీ మొదటి వార్డ్ అభ్యర్థి పడిదల సరస్వతి–చిరంజీవి దంపతుల, మరియు యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ – చాందిని దంపతులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదలైన ఇందిరమ్మ ఇంటి దర్వాజా ఎత్తే కార్యక్రమంలో పాల్గొన్న అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాలనీవాసులు ఈ సందర్భంగా ఇరువురి కుటుంబాలలో పూజలు నిర్వహించి ఒక పండుగ వాతావరణంలాగా ఈ యొక్క దర్వాజా కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, మట్ట భద్రారెడ్డి, వేముల విజయ్, వెంకన్న, హర్ష నాయక్, సిపిఐ పార్టీ నాయకులు ఈనపల్లి పవన్ సాయి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇసంపల్లి కృష్ణ, శెట్టిపల్లి భాస్కర్, గొల్లపల్లి దేవదాసు, గొల్లపల్లి శ్రీను, మేస్త్రి ఐలయ్య, మరియు ఎస్సీ కాలనీ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మధిర నియోజకవర్గంలో ఎక్కువ సర్పంచ్ స్థానాలను బిఆర్ఎస్ కైవసం చేసుకోవడం ఖాయం







ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఅల్లినగరం వంగవీడు గ్రామ ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు మధిర మండలంలోని అల్లినగరం వంగవీడు గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ పంచాయతీ సర్పంచులను అత్యధిక మెజారిటీతో గెలిపించుటకు గాను స్థానిక నాయకులను కలిసి వారి గెలుపు కొరకు తగు సూచనలు ఇచ్చిన ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి లింగాల కమల్ రాజు వారితో పాటుగా ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు ముఖ్య నాయకులు మండల నాయకులు మధిర పట్టణ నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అక్రమ నిర్మాణాలకు అండదండలు

## -ఆకుల సతీష్ అండ్ జై శంకర్ గౌడ్ టీమ్ నిరసన కుత్బుల్లాపూర్ డిసెంబర్ 08 ( ప్రజా గొంతుక )



కైసర్ నగర్ గండి మైసమ్మ రోడ్డుపై ఎమ్మెల్యే అనుచరులు వి లిక్కర్ మార్ట్ కోసం రోడ్ బఫర్ జోన్‌ను ఆక్రమించి దాదాపు 12 అక్రమ షెడ్లు నిర్మించినప్పటికీఅధికారులు చర్యలు తీసుకోకపోవడంపై ఆకుల సతీష్ అండ్ నల్ల జై శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా చేసి గేటుకు వినతిపత్రం కట్టి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...ఆక్సిజన్ హోమ్స్ అపార్ట్‌మెంట్ వద్ద60 ఫీట్ల రోడ్డు ప్లస్ 30 ఫీట్ల ఫుట్‌పాత్,కైసర్ నగర్ వైపు 60 ఫీట్ల బఫర్ జోన్,అపార్ట్‌మెంట్ సెట్‌బ్యాక్ (10 మీటర్లు) ఈ మొత్తం స్థలాన్ని అనుమతులు లేకుండా ఆక్రమించి భారీ షెడ్లు నిర్మించారని తెలిపారు. వీటిలో ఒకదాంట్లో లిక్కర్ మార్ట్ ను అక్రమంగా ఏర్పాటు చేసిన విషయాన్ని అధికారులు కనుగొనకపోయినా కూడా చర్యలు తీసుకోవడంలేదని అన్నారు.ప్రమాదాల అవకాశం:లిక్కర్ షాపుకు పార్కింగ్ లేకపోవడంతో వాహనాలు రోడ్డుపైనే నిలిపి భారీ ట్రాఫిక్, ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని పేర్కొన్నారు.షాకింగ్ అవినీతి ు అక్రమ షెడ్లకు హౌస్ నెంబర్ కేటాయింపు!అధికారుల అవినీతి ఎంత తీవ్రంగా ఉందో చెప్పడానికి ఒక ఉదాహరణ:అనుమతులు లేని అక్రమ షెడ్లకు కూడా ఇంటి నెంబర్ కేటాయించడం జరిగిందని,ఇది మున్సిపల్ అవినీతి ఏ స్థాయిలో ఉందో స్పష్టంగా చెప్పే సంఘటనగా నాయకులు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా బిఆర్ఎస్ అనుచరుల మాటే శాసనం!కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మొత్తం అవినీతి అధికారుల నియంత్రణలో ఉందని, ఇంకా వారు బిఆర్ఎస్ నాయకుల కోసమే పనిచేస్తున్నారని ఆక్షేపించారు. ఇదేనా ప్రజల కోసం వచ్చిన ప్రభుత్వం? అని ప్రశ్నించారు.ముఖ్య డిమాండ్లు:1. అక్రమంగా నిర్మించిన 12 భారీ షెడ్లను వెంటనే కూల్చివేయాలి.2.గాజులరామారం సర్కిల్ అండ్ టౌన్ ప్లానింగ్ అధికారులపై కఠిన విచారణ జరపాలి.3.రోడ్‌ఫుట్‌పాత్‌బఫర్ జోన్ ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.4. అక్రమంగా ఏర్పాటు చేసిన లిక్కర్ మార్ట్ ను వెంటనే తొలగించాలి5. ముఖ్య విజ్ఞప్తి:సీఎం రేవంత్ రెడ్డి , కుత్బుల్లాపూర్ ఇంచార్జి మంత్రి దిద్దిళ్ళ శ్రీధర్ బాబు,అవినీతి, అధికార దుర్వినియోగం స్పష్టంగా కనబడుతున్నందున,గాజులరామారం పై వెంటనే విచారణ ఆదేశించి సస్పెండ్ చేయాలిఅని నాయకులు విజ్ఞప్తి చేశారు. హెచ్చరిక:మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో హైడ్రా కమిషనర్ కార్యాలయంలో పెద్ద ఎత్తున ఫిర్యాదు చేస్తామన్నారు.అక్రమ నిర్మాణాలపై చర్యలు వచ్చే వరకు ఈ ఆందోళన ఆగదు అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, కంది శ్రీరాములు, పులి బలరాం, భీమ్ రాజ్, బీజేవైఎం శ్యామ్, దేవర రమేష్, బీజేవైఎం మణికంఠ, అరుణ్ రావు, ఈశ్వర్ రెడ్డి, చందు, లానా , మారి గణేష్, వేముల రమేష్, కీర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఒకే చోట ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు.పినపాక.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ప్రజా గొంతుకు న్యూస్ డిసెంబర్/ 8 అసలు అభ్యర్థి ఎవరు.రెబల్ అభ్యర్థి ఎవరు..అయోమయంలో తలలు పట్టుకుంటున్న ఓటర్లు., పినపాక మండలంలో సుమారు 400 ఓటర్లు ఉన్న సీతారాంపురం పంచాయతీలో విచిత్రమైన పరిస్థితి నెలకొంది. స్థానిక పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారు. ఒకరిని విత్ డ్రా చేయించగలరని నమ్మకంతో నామినేషన్ వేయించారు. కాంగ్రెస్ పార్టీ స్థానిక పెద్దలు ఊహించని విధంగా ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ విత్ డ్రా చేసుకోకుండా బరిలో నిలిచారు. అసలు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఎవరు. రెబల్ అభ్యర్థి ఎవరు. అనేది సీతారాంపురం పంచాయతీలోని ఓటర్లు అర్థం కాక తల్లులు పట్టుకుంటున్నారు. సర్పంచ్ అభ్యర్థులుగా కాటిబోయిన అనిత, నాలి అనిత అభ్యర్థులు పోటీలో నిలబడటం స్థానిక ఓటర్లను అయోమయానికి గురిచేస్తుంది. స్థానిక నేతలు ఎటువంటి చొరవ చూపకపోవడం మూలాన ఈ పరిస్థితి నెలకొన్నదని స్థానిక ఓటర్లు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం ప్రచారాలు ముమ్మరంగా కొనసాగుతున్న వేళ పార్టీ నాయకుల ఫోటోలతో బ్యానర్లు కొట్టించటం, కరపత్రాలను పంచటం చేస్తున్న వేళ ప్రచారాన్ని కొనసాగిస్తూ ఉండటం వలన స్థానిక ఓటర్లు తమ ఓటును వినియోగించుకునే క్రమంలో అయోమయానికి గురి చేసే పరిస్థితి నెలకొంది. ఇంత జరుగుతున్నా కూడా స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దృష్టి సారించకపోవడం మూలాన ఈ పరిస్థితి నెలకొన్నదని, పంచాయతీ ఎన్నికల అనంతరం వెలువడే తుది ఫలితాల్లో ఊహించని ఫలితాన్ని చవిచూసినట్లయితే ఆ పరిణామాలకు ఎవరు బాధ్యత తీసుకుంటారని, పార్టీలో క్రమశిక్షణ రాహిత్యం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నా కూడా దీనిపై ఎ



# పున్న కైలాష్ నేత కి అనుముల మండల పద్మశాలి సంఘం సన్మానం.

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:08 నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు గా పున్నా కైలాష్ నేత ఎన్నికైనందున నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం హాలియా మున్సిపాలిటీ పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ కుకుడాల ఆంజనేయులు , ప్రధాన కార్యదర్శి గడ్డం రమణయ్య , కోశాధికారి నామని సుధాకర్,గౌరవ సలహాదారులు కొంగరి రమణయ్య ఈరోజు నల్లగొండలో జిల్లా అధ్యక్షునికి అనుముల పద్మ సంఘం ద్వారా పుష్పగుచ్చమిచ్చి, శాలువా తో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పద్మశాలి నాయకులు తదితరులు పాల్గొని అభినందించారు



# అవకాశం ఇవ్వండి అండగా ఉంటా నెల రోజుల్లోనే మాదారంలో కోతుల బెడద లేకుండా చేస్తా సర్పంచ్ అభ్యర్థి కుశనపల్లి లక్ష్మణ్

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం మాదారం టౌన్షిప్ సిపిఐ కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి కుశనపల్లి లక్ష్మణ్ ఈరోజు ప్రచారంలో భాగంగా రామాలయంలో డిసిసి ఉపాధ్యాయులు సూరం రవీందర్ రెడ్డి తో కలిసి సర్పంచిగా గెలవాలని పూజలు చేసినారు అనంతరం ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల ఆశీర్వాదాలను కోరుతున్నారు.గ్రామంపై సంపూర్ణ అవగాహన కలిగిన యువకుడిగా, గ్రామ అభివృద్ధికి పలు విధాలుగా సేవలు చేసిన అనుభవం తనకు ఉందని తెలిపారు.చదువుకున్న వ్యక్తిగా,కులమత భేదాలు లేని వాతావరణాన్ని గ్రామంలో నెలకొల్పడానికి కృషి చేస్తానని,గ్రామపంచాయతీ వ్యవస్థపై పూర్తి అవగాహనతో ప్రజల సమస్యలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు.మన కంటికి రెప్పలా కాపాడుకుంటూ,ఇంకా అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను.ఎల్లప్పుడూ మీ గురించి ఆలోచించే వ్యక్తిని.నాకు మీ ఆశీర్వాదం, మద్దతు ఇవ్వండి,అని ఆయన గ్రామ ప్రజలను కోరారు. అలాగే గెలిచిన నెల రోజుల్లోనే మాదారంలో కోతుల బెడద లేకుండా చేస్తానని ప్రామిస్ చేసినారు ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ కాంగ్రెస్ నాయకులు ఉన్న వార్డ్ నెంబర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికల పోలింగ్ స్టేషన్ లనుపరిశీలించిన డీఎస్పీ, సీఐ.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 8: మెదక్ జిల్లా. శివంపేట మండలం,తూప్రాన్ డిఎస్పి నరేందర్ మరియు తూప్రాన్ సిఐ రంగా కృష్ణ, మరియు శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి శివంపేట మండలంలోని వివిధ గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్స్ ను సందర్శించి అక్కడి పరిస్థితులను పర్యవేక్షించి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను సజావుగా జరిగేలా ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది. అదేవిధంగా ఎన్నికల సమయంలో వాట్స్అప్ లో గాని, ఇతర సోషల్ మీడియా లో గాని ఎవరిని ఉద్దేశించి అనుచిత వ్యాక్యాలు చేయరాదు మరియు రెచ్చగొట్టే మెసేజ్ లు పంపరాదు అన్ని వాట్స్ అప్ గ్రూప్ లు మరియు ఇతర సోషల్ మీడియా ఫ్లాట్ ఫాంలు పోలీస్ వారి పర్యవేక్షణలో ఉంటాయి. ఓటర్స్ అందరూ తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.



# నిరుపేద సివిల్స్ అభ్యర్థికి హెల్పింగ్ హాండ్స్‌చేయూత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయినా, ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ ఉన్నత విద్యను అభ్యసించిన మంచిర్యాల జిల్లా యువకుడు ఎస్. అశ్విన్ కుమార్ సివిల్స్ సాధననే లక్ష్యంగా కృషి చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో, ఆయనకు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ చారిటీ సంఘం చేయూతనందించింది. సోమవారం తెలంగాణ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో, సంఘం తరపున అధ్యక్షులు గాయకవాడ్ తులసిదాస్ మాంగ్, ప్రధాన కార్యదర్శి జె. ప్రేమ్ దేవేందర్ ఆధ్వర్యంలో, రూ.14,000 విలువ గల 50 పుస్తకాల సమాహారం ను ప్రభుత్వ అదనపు కార్యదర్శి శ్రీ వి. సైదా చేతుల మీదుగా అశ్విన్ కుమార్‌కు అందజేశారు. గమనించదగ్గ విషయం ఏమిటంటే, గతంలో కూడా ఈ విద్యార్థి ఎమ్మెస్సీ చదువుకోడానికి రూ.25,000 ఆర్థిక సహాయం హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ అందించింది.ఈ కార్యక్రమంలో కోశాధికారి బి. గుణవంత్ రావు (ప్రభుత్వ ఉపకార్యదర్శి), ఎస్తేర్ రాణి, శైలజ, రాధాకృష్ణ, సూరజ్ బిన్నీ, ఉమ (రిటైర్డ్ ఉద్యోగి), ఎం. ప్రవీణ్ (నాయిబ్ తహసీల్దార్) తదితరులు, అలాగే సచివాలయంలోని వివిధ శాఖలకు చెందిన పలువురు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన జిల్లా వ్యవసాయ అధికారి

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలంలోని ఖమ్మంపాడు గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టిన వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు .వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలియజేశారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా 60 కిలోలు కార్బన్ మోనాక్సైడ్ మరియు 1400 కిలోల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందని తద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని తెలియజేశారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలోని తేమశాతం తగ్గుతుందని తెలియజేశారు. కావున రైతులందరూ వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు. సింగిల్ సూపర్ ఫాస్పేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి భూమిలో కలియదున్నాలని సూచించారు. అనంతరం మధిర మరియు ఖమ్మంపాడు గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి , ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కనకం సాయిదీక్షిత్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు సుష్మ మరియు రైతులు పాల్గొన్నారు.

4

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

మంగళవారం09
డిసెంబర్2025



## ఘనంగా సీయెను కల్వరికొండ దగ్గర ప్రథమ వార్షికోత్సవం

– పాలవాయి గ్రామంలో జోగులాంబగద్వాల జిల్లా మల్దకల్ మండల్ పాల్వాయి గ్రామంలో సీయో కల్వరి కొండ దగ్గర ప్రథమ వార్షికో త్సవము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి రెవరెండ్ వి. ప్రకాష్ పాస్టర్ గారు యేసుక్రీస్తు క్రిస్తు ప్రభువు మానవాళి కి చూపిన సన్మార్గం గురించి బోదించారు. ఈ కార్యక్రమం లో సంఘ పెద్దలుగ్రామస్తులుపాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో స్వర్ణ పథకం సాధించిన పంతంగి వేద గౌడ్ :



మర్రిగూడ గ్రామానికి చెందిన పంతంగి గీత– లక్ష్మీపతి గౌడ్ కుమార్తె వేద గౌడ్: (ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్యమర్రిగూడ): మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన పంతంగి గీత – లక్ష్మీపతి గౌడ్ కుమార్తె పంతంగి వేద డిసెంబర్ 6, 7 తేదీలలో సంగారెడ్డి జిల్లా లో జరిగిన రాష్ట్ర స్థాయి కిక్‌బాక్సింగ్ పోటీలలో కిక్ లైట్ విభాగం మరియు లైట్ కాంటాక్ట్ విభాగం రెండింటిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచి రెండు స్వర్ణ పతకాలు గెల్చుకుంది. పంతంగి వేద తెలంగాణ కిక్‌బాక్సింగ్ టీ%శీ% కోచ్ వై. రాజు వద్ద శిక్షణ పొందుతూ ఈ విజయం సాధించడం పట్ల తల్లిదండ్రులు , కోచ్ మరియు గ్రామస్థులు హర్షం వ్యక్త%శీ% చేశారు. రానున్న భవిష్యత్తు కాలంలో ఇంకా మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## దేవరకొండ ఎక్సైజ్ సీఐ గారిని వెంటనే సస్పెండ్ చేయాలి




ప్రజా గొంతుక డిసెంబర్ 8 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ సిపిఎం డిమాండ్ సిపిఎం మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ....కాసులకు కక్కుర్తి పడి జననివాస ప్రాంతాల మధ్యలో వైన్ షాప్ లకు,పర్మిషన్ ఇచ్చిన ఎక్స్చేంజి దేవరకొండ సిఐ.ని వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. జననివాసాలు. ఫంక్షన్,హాల్,హాస్టల్లు. దేవుని గుళ్ళు,ఓపెన్ జిమ్ము ఉన్న ప్రజల అభిప్రాయాల సేకరణ చేయకుండా హైకోర్టు నిబంధనలను ధిక్కరిస్తూకాసులకు కక్కుర్తి పడి అక్కడి ప్రజలు వైన్స్ షాప్ వద్దని గగ్గోలు పడిన ప్రజలపై దౌర్జన్యం చేస్తూ దేవరకొండ ఎక్స్చేంజ్ సిఐ వైన్ షాపుకు పర్మిషన్ ఇవ్వడం ఏంటని. వారు అన్నారు. కనుక వెంటనే పై అధికారులు స్పందించి ఇచ్చిన పర్మిషన్ను వెంటనే రద్దు చేయాలని వారు అన్నారు లేని యెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు




## ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి సెంటర్ ను పరిశీలించిన పుప్పాల భాస్కర్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 08 ( ప్రజా గొంతుక ) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధిలోని శివాలయం నగర్‌లో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలను డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సోమవారం సందర్శించారు. సీఎస్ఆర్ ఫండ్స్ ద్వారా నిర్మాణంలో ఉన్న టాయిలెట్ బ్లాక్‌ను పరిశీలించి, పనుల నాణ్యతపై సూచనలు చేశారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాలలో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. స్కూల్‌లో వాలంటీర్ లేకపోవడం, అంగన్వాడీ సెంటర్‌లో మహిళా హెల్పర్ లేకపోవడం తదితర సమస్యలను విద్యార్థులు మరియు స్థానికుల నుంచి తెలుసుకున్నారు. ఈ విషయాలను గౌరవనీయ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారు దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని భాస్కర్ గారు తెలిపారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా జరుగుతున్న నిర్మాణాల్లో నాణ్యతను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రాజశేఖర్, స్థానిక నాయకులు డేవిడ్ , చంద్రశేఖర్ , రవికుమార్ , శివ తదితరులు పాల్గొన్నారు.




## సర్పంచ్ ను వార్డు మెంబర్లను గెలిపించాలి:

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): చండూరు మండల పరిధిలోనినేర్మట గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నారాపాక వసంత ధనయ్య ను, వీరితోపాటు వార్డు మెంబర్ కు నామినేషన్ వేసిన వార్డ్ మెంబర్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. సోమవారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో ఇంటింటి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్పంచ్ అభ్యర్థినారపాక వసంత ధనయ్యను గెలిపిస్తే మీ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారని ఆయన అన్నారు. ఒక్కసారి వారికి అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తారని ఆయన అన్నారు. జరగబోయే ఎన్నికలలో పర్సు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నందికొండ నరసింహారెడ్డి,నారపాక శంకరయ్య, జెర్రిపోతుల ధనంజయ, బండమీది ఎల్లయ్య, బండమీది వెంకటయ్య, నారపాక పెద్ద ఆంజనేయులు, నారపాక ధనయ్య,ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, నారపాక నరసింహ, నారపాక బిక్షం, బొడిగె నగేష్, లక్ష్మయ్య, బండమీది పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎంలు భద్రపరిచినస్ట్రాంగ్‌రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని

–జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సోమవారం సంబంధిత అధికారులు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖీలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల్లో పోస్టల్ బ్యాలెట్ భయం

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ బహిర్గతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: పోస్టల్ బ్యాలెట్ను సైతం సాధారణ ఓటు హక్కు వినిగించుకునే బ్యాలెట్ బాక్స్ లోనే వేస్తున్న, బ్యాలెట్ పత్రాలతో పాటు పోస్టల్ బ్యాలెట్ లను కూడా వేయడం ద్వారా ఓటు రహస్యాన్ని కాపాడేందుకు అవకాశం ఉంటుందని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా పిఎస్ హెచ్ఎంఎ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తుప్పలి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ బ్యాలెట్ ఓటును వీలు కానీ పక్షంలో ప్రత్యక్షంగా పోస్టల్ బ్యాలెట్ లను లెక్కించడం వల్ల గ్రామ పంచాయతీల ఎన్నికల ఫలితాలు ఒకటి రెండు ఓట్ల తేడాతో ప్రభావితం చేసే పరిణామాలు ఉండడంతో పోస్టల్ బ్యాలెట్ విరిగించుకోవాలని భావిస్తున్న వారు ఆందోళన చెందుతున్నారని సూచించారు. ఇటీవల కాలంలో గ్రామాల్లో రాజకీయ కక్షలు నామినేషన్ల దాఖల సమయంలోనే మరణాలు, బెదిరింపులు,దాడులు జరగడంతో రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాల్లో పోస్టల్ బ్యాలెట్ల వినియోగదారులు ఆందోళన చెందాల్సి వస్తుందని,ఉద్యోగ సంఘాలు సైతం ఆందోళన చెందుతున్నాయని అన్నారు. ఎన్నికల అధికారులు ఈ పరిణామాలను పరిగణలోకి తీసుకొని పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ బహిర్గతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఓటు రహస్యాన్ని కాపాడాలని అన్నారు.



## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసుకుందాం

సర్పంచ్ అభ్యర్థి చంద్ర భూపాల్ రావు. ఇంటింటికి వెళ్లి ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ నాయకులు. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చంద్ర భూపాల్ రావు ప్రచారంలో మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని ఇంటింటికి తిరిగి గ్రామ ప్రజల ఆశీర్వాదాలను కోరుతున్నారు. గ్రామంపై సంపూర్ణ అవగాహన కలిగిన నాయకుడిగా, గ్రామ అభివృద్ధికి ఉప సర్పంచిగా పలు విధాలుగా సేవలు చేసిన అనుభవం తనకు ఉందని తెలిపారు. చదువుకున్న వ్యక్తిగా,కులమత భేదాలు లేని వాతావరణాన్ని గ్రామంలో నెలకొల్పడానికి కృషి చేస్తానని,గ్రామపంచాయతీ వ్యవస్థపై పూర్తి అవగాహనతో ప్రజల సమస్యలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. మన గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఇంకా అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను. ఎల్లప్పుడూ మీ గురించి ఆలోచించే వ్యక్తిని నాకు మీ ఆశీర్వాదం,మద్దతు ఇవ్వండని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,గ్రామ అధ్యక్షుడు షార్పొద్దీన్,ఉపాధ్యక్షులు వేముల రాములు,యూత్ అధ్యక్షులు ఉప్పు సోమలింగం,మాజీ వార్డు మెంబర్ గుండా బాలకృష్ణ,భీం భాస్కర్,బోయిని కృష్ణయ్య,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా డబ్బులు అడిగితే ఎవ్వరికీ ఇవ్వద్దు

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్కుత్బుల్లాపూర్ డిసెంబర్ 08 ( ప్రజా గొంతుక )బీరప్ప నగర్ లో రహదారి వెడల్పు పేరిట మరమ్మతులు చేస్తుంటే వాటర్ లైన్ పగిలి మూడు రోజులైతున్నప్పటికీ పట్టించుకోకపోవడం వల్ల సోమవారం బీరప్ప నగర్ ప్రజలు నిరసనను వ్యక్తం చేసారు. ఈ విషయాన్ని సిపిఐ నాయకత్వం కాంట్రాక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సాయంత్రం సాయంత్రం లోపు మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ సమస్య పరిష్కరించకపోతే మంగళవారం ధర్నా నిర్వహిస్తామని ప్రజలంతా కలిసి హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ.... రోడ్డు వేసే క్రమంలో కొంతమంది అవసరాల కోసం రోడ్డు అలైన్మెంట్ ను మార్చడం వల్ల ఆ దారి వెంబడి ఉన్నటువంటి ఇంటి వాళ్లకు కొంత స్థలం ముందు భాగాన ఉండటం జరుగుతున్నది దీన్ని ఆసరాగా చేసుకుని కొంత మంది ఆ ఇంటి యాజమాన్యాల దగ్గర 50 గజాల వాళ్లకు 50 వేలు,80 గజాల వాళ్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్టు ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఈ విషయం సిపిఐ నాయకత్వానికి తెలియడం వల్ల నేడు బస్తి ప్రజలకు ఎవరు కూడా డబ్బులు ఇవ్వద్దని ఆ స్థలం ప్రభుత్వానిదేనని రానున్న రోజుల్లో ఆ స్థలంలో పాదచారుల బాట ఏర్పాటు చేపిస్తామని కాబట్టి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, లక్ష్మి,నాగ లక్ష్మి, భాగ్యమ్మ, సోమేశ్వరి,రవీందర్ రెడ్డి,పి ఎన్ రెడ్డి,సువర్ణ బాలాజీ,ఉమా, నర్సింహా, కళ్యాణి,సత్యమ్మ,యాదయ్య,యూసఫ్,వనజ,ప్రభాకర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## బ్యాట్ గుర్తుకు ఓటు వేయండి గ్రామాభివృద్ధికి తోడ్పడండి



వలిగొండ డిసెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి మండల పరిధిలోని గోపరాజుపల్లి సిపిఐ బిఆర్ఎస్ బలపర్చినసర్పంచ్ అభ్యర్థి సలిగంజి వీరస్వామి కి బ్యాట్ గుర్తు వచ్చింది సోమవారం గ్రామంలో ప్రచారం ప్రారంభించి ఓటర్లను ఓటును అభ్యర్థించారు అనంతరం సర్పంచ్ అభ్యర్థి వీరస్వామి మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అంతేకాకుండా మన గ్రామంలో అందరిని కలుపుకు పోయే వాడిని అనితనకున్న అనుభవంతో గ్రామ సమస్యలను పరిష్కరిస్తాననిఅన్నారు అంతేకాకుండా గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని గ్రామంలోని ఉన్న సమస్యలను ప్రతి ఒక్కటి పరిష్కరిస్తానని అన్నారు ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కీసర్ల సత్తిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపల్లి రమేష్ సంగిశెట్టి ప్రభాకర్మండిపల్లి వెంకన్న పాలకూర్ల ఎల్లయ్య దొండ నరసయ్య కట్ట సురేష్ లావణ్య వలమల్ల యశోద కృష్ణకాంత్ సలిగంజి రామ మల్లయ్య దొండ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు



## కొప్పుల రమేష్ మృతి నివాళులర్పించిన.టీ.జే.ఎం.యు

## రాష్ట్ర అధ్యక్షులు ఐ.ప్రభాకర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరి నగర్ ఒక హృదయ విదారకమైన ఘటన చోటు చేసుకోవడం బాధాకరమైన విషయం టీజేఎంయు ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరణ వార్త విన్నా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.ప్రభాకర్ హుటాహుటిన కొత్తగూడెం చేరుకున్నా ఆయన యూనియన్ కొందరు సంఘ సభ్యుల తో కలిసి కొప్పుల రమేష్ నివాసానికి చేరుకొని రమేష్ పార్థివదేహాని కి పూలమాలవేసి నివాళులర్పించారు. రమేష్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతినీ తెలిపిన తెలంగాణ జర్నలిస్టుల మీడియా యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ రమేష్ సంగం పట్ల ప్రత్యేకమైన గౌరవంతో సంఘానికి సేవ చేశారని వారి మరణం వార్త తమ హృదయాన్ని కలిసి వేసిందని రమేష్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలబడుతుందని రమేష్ కుటుంబాన్ని ఓదార్చారు.ఒక సీనియర్ పాత్రికేయుడు గా ప్రభుత్వానికి ప్రజలకు వారిది గా పనిచేశారు అని రమేష్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని ఆదుకోవాలని కోరారు.తెలంగాణ పత్రికకు రిపోర్టర్ గా పనిచేస్తున్న ఆయన ఆకస్మికంగా మృతి చెందడం జిల్లా ప్రజలు తీవ్రమైన భావోద్వేగానికి గురయ్యారు.హఠాత్తుగా జరిగిన ఈ ఘటనపై స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర అధ్యక్షులు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఐ.ప్రభాకర్ తో పాటు పాత్రికేయుల టీ జే ఎం యు సంఘ,కుటుంబ సభ్యులు బి.రాము నాయక్ కొత్తగూడెం మండల అధ్యక్షులు,జూలూరుపాడు ప్రధాన కార్యదర్శి గడిదేసి ప్రేమ్ కుమార్ జూలూరుపాడు సంఘ సభ్యులు పనిత మార్కు ఖమ్మం మిత్రుడు ప్రశాంత్ స్నేహితులు జిల్లా మీడియా ప్రతినిధులు కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజల తరపున ధైర్యంగా ఆయన సేవలను పలువురుగుర్తుచేసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం ముందుండడం లో ఆయన చూపించిన ధైర్యం, సాహసం మరువలేనిదని పేర్కొన్నారు.పాత్రికేయ రంగానికి తీరని లోటు అన్నారు.పాత్రికేయుని గా ఆయన చేసిన సేవలు అభినందనీయం కుటుంబానికి అండగా అందరం కలిసి నిలబడాలి అని ఐ.ప్రభాకర్ తెలిపారు.మృతునికుటుంబానికిప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

సలిగంజి వీరస్వామి వలిగొండ డిసెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా అని వలిగొండ మండలంలోని గోపరాజుపల్లి సర్పంచ్ అభ్యర్థి సలిగంజి వీరస్వామిఅన్నారు. సోమవారం గ్రామంలోని గడపగడప తిరిగి ప్రచారం చేస్తూ వారు మాట్లాడుతూ.గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని పదవి కోసం కాదు ప్రజల సంక్షేమ కోసం పని చేసే వ్యక్తిని అని మీరందరూ ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలనిఅన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యమని తెలిపారు..





## కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకు ప్రచారం

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 8/ కొత్తగూడెం: రుద్రంపూర్ / రాంపురం / అంబేత్కర్ నగర్ / గౌతంపూర్:స్థానిక పంచాయతీ ఎన్నికల్లో భాగంగా, రుద్రంపూర్, రాంపురం, గౌతంపూర్, అంబేత్కర్ నగర్ గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ : 08/12/2025) ఐఎన్టీయూసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఉమ్మడిగా విస్తృతస్థాయి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, అందులో భాగంగా మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ మహిళల పట్ల తమ ప్రభుత్వం గౌరవాన్ని చాటుకుందని ఆయన పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధిలో మంత్రి పాత్రముఖ్యంగా, జిల్లా మంత్రివర్యులు పొంగులేటి శీనన్న అన్ని తానై ముందుండి జిల్లా అభివృద్ధిని నడిపిస్తున్నారని, దీని ద్వారా జిల్లాను ఒక ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతున్నారని రజాక్ అన్నారు.రానున్న ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్ అభ్యర్థులందరినీ భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యతను ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మరియు ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

భీమిడి శైలజ వలిగొండ డిసెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని వలిగొండ మండలంలోని వర్కట్ పల్లి సర్పంచ్ అభ్యర్థి భీమిడి శైలజ అన్నారు. సోమవారం గ్రామంలోని గడపగడప తిరిగి ప్రచారం చేస్తూ వారు మాట్లాడుతూ.గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని పదవి కోసం కాదు ప్రజల సంక్షేమ కోసం పని చేసే వ్యక్తిని అన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని అన్నారు గ్రామ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు.



## సంక్షేమ పథకాలే మా విజయానికిమార్గదర్శకాలు

సర్పంచి అభ్యర్థి చంద్ర భూపాల్ రావు.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థి చంద్ర భూపాల్ రావు ఇంటింటి ప్రచారంలో భాగంగా మీడియాతో మాట్లాడుతూ ఈ విదంగా అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని సుమారు మా గ్రామంలో పరిగి శాసనసభ్యులు రామ్మోహన్ రెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు తోడ్పటుతో గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజరై పనులు నడుస్తున్నాయని అన్నారు.అదేవిధంగా సుమారుగా 100 కు పైగా కొత్త రేషన్ కార్డులు మరియు పేద ప్రజలకు సన్న బియ్యం,ఫ్రీ బస్సు,ఉచిత విద్యుత్తు, ఇవన్నీ ప్రజా సంక్షేమం కొరకు కాంగ్రెస్ పార్టీ అనతి కాలంలోనే నెరవేర్చిందని సూచించారు.గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ సస్యశ్యామలంగా అభివృద్ధిలో ముందుకు పోతున్న తరుణంలో ఇంకా అనేక సంక్షేమ పథకాలు ఈ గ్రామంలో అందించాల్సి ఉందని అన్నారు.గ్రామంలో ఏ ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తూ కాంగ్రెస్ పార్టీకె ఓటు వేస్తారని కోరడమైనది.పేదవారికి సంక్షేమ ఫలాలు అందించే దిశగా మీ అమూల్యమైన ఓటు నాకు వేసి ఈ అవకాశాన్ని ఓటు రూపంలో చెప్పాలని ఓటర్లకు తెలియజేశారు.

## అప్పుల బాధతో గడ్డి మందు సేవించి బలవన్మరణం



భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి :కాజిపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వర్కర్ జాగటి శంకర్ తండ్రి దుర్గయ్య వయసు 43 సంవత్సరాలు కులం మాదిగ అనే వ్యక్తి తన కుటుంబ అవసరాల నిమిత్తము చేసిన అప్పును తీర్చలేక మనస్థాపం చెంది నిన్నటి రోజు అనగా తేదీ 7.12. 2025 నాడు ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినాడు వెంటనే చికిత్స నిమిత్తం మంచిర్యాలలోని ప్రభుత్వాసుపత్రి లో ప్రథమ చికిత్స అనంతరం అక్కడ నుంచి అక్కడే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యం పొందుతూ ఈరోజు తేదీ 8.12.2025 తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో మృతి చెందినాదని మృతుని భార్య ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించడమైనది. కాగా మృతునికి ఇద్దరు కుమార్తెలు కలరు.



## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

వలిగొండ డిసెంబర్ 8 ప్రజా గొంతుక వలిగొండ మండల పరిధిలోని జాలుకాలువ గ్రామ సర్పంచ్ గా మరోసారి ప్రజలందరూ అవకాశం కల్పిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మద్దెల మంజుల సందీప్ అన్నారు. సోమవారం గ్రామంలో ప్రచారం చేస్తూ పలు వార్డుల్లో ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామానికి ఐదు సంవత్సరాల పాటు సర్పంచ్ గా సేవలు అందించడంతోపాటు బీఆర్ఎస్ ప్రభుత్వ సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు.మరోసారి అవకాశం కల్పిస్తే గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు.




## నమూనా ఎన్నికల పోలింగ్

తరిగొప్పుల మండలం ప్రజా గొంతుక ప్రతినిధి స్థానిక %ూమీ=×గాూ% తరిగొప్పుల పాఠశాలలో విద్యార్థుల కు నమూనా ఎన్నికల పోలింగ్ ను నిర్వహించి వారికి సోమవారం అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరివేద మధుసూదన్ రెడ్డి ఎన్నికల సరళిని పరిశీలించి పిల్లల కు ఎన్నికల ప్రక్రియ, ఓటు విలువ పై అవగానకల్పించారు. అంతకు ముందు ఎన్నికల షెడ్యూలు విడుదల, నామినేషన్లు,కౌంటింగ్,పోలీస్ బందోబస్తూ లాంటి అన్ని ప్రక్రియలు పూర్తి చేశారు.అనంతరం గెలిచినా అభ్యర్థులచే ప్రమాణస్వీకారం చేశారు.కాగా ఈ కార్యక్రమం లో విజయ, %ఎం%. యూసుఫ్ పాషా, పద్మ, అమర్నాథ్, శ్రీనివాస్, నాగరాణి, అనిత, కవితశ్రీ, సుమలత, రవి, కుమారస్వామి, సంధ్య, ఖాజా, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## కొబ్బరి పీచు వాహనంలో సుమారు రూ.1.11కోట్ల విలువ గల గంజాయి పట్టి వేత



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుట్టచప్పుడు కాకుండా తరలిస్తున్న సుమారు కోటి రూపాయల విలువ గల గంజాయిని భద్రాచలం పోలీస్ అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. సుమారు కోటి రూపాయల పైన విలువ గల గంజాయిని సమయస్ఫూర్తితో పట్టుకున్న అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐఏఎస్, భద్రాచలం ఏఎస్పీ విక్రమ్ సింగ్ కుమార్ ఐఏఎస్ అభినందించారు. సోమవారం భద్రాచలం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఘటనకు సంబంధించిన వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఆదివారం సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో %టా×% సతీష్ తన సిబ్బందితో కూనవరం రోడ్డు ప్రాంతంలో వాహన తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఆ సమయంలో కూనవరం నుండి భద్రాచలం వైపుగా వస్తున్న అశోక్ లైలాండ్ వాహనం కొంత దూరంలో పోలీస్ వారిని చూసి హనాన్ని వెనుకకు మళ్ళించి తప్పించుకొని పారిపోయే ప్రయత్నం చేయడాన్ని గమనించిన పోలీసులు, అట్టి వాహనాన్ని కొంత దూరం వెంబడించి పట్టుకున్నారు. అట్టి వాహనాన్ని %=ూ% ఆఫీసు వద్దకు తీసుకొని వచ్చి వెలుతురులో తనిఖీ చేయగా, అందులో 110 ప్రభుత్వ నిషేదిత గంజాయి ప్యాకెట్లను తరలిస్తున్నట్లు గుర్తించి, వాహనంలో ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వాహనంలో పట్టుబడిన 110 ప్యాకెట్లలో సుమారుగా ఒక కోటి రూ:1,11,48,300/-ల విలువ గల 222.966 కేజీల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించి పంచనామా యుక్తంగా పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. పట్టుబడిన నలుగురు వ్యక్తులతో పాటు ఇట్టి గంజాయిని విక్రయించిన, కొనుగోలు చేస్తున్న వ్యక్తులపై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు?అరెస్టు చేయబడిన ముద్దాయిల వివరములు ఇలా ఉన్నాయి...1) కూరపాటి బుచ్చయ్య ఏ మణి, తండ్రి పేరు: (లేట్) విటల్, వయస్సు: 39 సం:రాలు, వృత్తి: హోటల్ వ్యాపారం, ప్రస్తుత నివాసం: మోతుగూడెం, చింతూరు మండలం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.2) కలుముల రమేష్, తండ్రి పేరు: గంగయ్య, వయస్సు: 26 సం:లు, వృత్తి: కూలీ %డ% వ్యాపారం, నివాసం: చొప్పుమామిడి ఏ సుకుమామిడి, మోతుగూడెం, చింతూరు మండలం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.3) షేక్ షఫివుద్దిన్ ఏ అబ్దుల్ జాఫర్, తండ్రి పేరు: (లేట్) అబ్దుల్ జావిద్, వయస్సు: 55 సం: రాలు, వృత్తి: డ్రైవర్, నివాసం: బృందావన్ కాలని, టోలి చౌక్, హైదరాబాద్.4) మహమ్మద్ మోసిన్, తండ్రి పేరు: మున్నిర్, వయస్సు: 30 సం: రాలు,వృత్తి: కూలీ మరియు డ్రైవర్, నివాసం: సాలార్జంగ్ కాలని,హైదరాబాద్.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం09 డిసెంబర్2025



# ఘనంగా 159వ శతాధిక జాతీయ కవి సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 08)సూర్యాపేట: శ్రీ శ్రీ కళా వేదిక సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేటలోని జయ భాస్కర బ్రాకెట్ హాల్లో జరిగిన 159వ శతాధిక జాతీయ కవి సమ్మేళనం జిల్లా అధ్యక్షులు పోతు గంటి వీరాచారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ సాహితీ, సంస్కృతిక, సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక జాతీయ చైర్మన్ సీఈవో అక్షర తపస్వి డాక్టర్ కత్తిమండ ప్రతాప్ గారు హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కవులు సామాజిక చైతన్యంతో అభ్యుదయ భావాలతో కవిత్వం రాయాలని కవులు కళాకారులు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. కవిత అభి వ్యక్తిలో భావనలు కవితాత్మకంగా అక్షర శిల్ప నైపుణ్యంతో వాస్తవ రూపా నైవిద్యం చూపించాలని అప్పుడే కవిత గుర్తింపు లభిస్తుందని ప్రతిభ మీది పట్టాభిషేకం మాది అంటూ ప్రతినెల నిరంతర కార్యక్రమాలు చేస్తూ సాహిత్య కళా రంగాలలో శ్రీశ్రీ కళావేదిక ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొందిందని అన్నారు.డా.పోతుగంటి వీరాచారి రచించిన “మట్టి పరిమళం” కవితా సంపుటి మరియు నల్లగొండ జ్వాల రచించిన అక్షర జ్వాల సంకలనాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆత్మీయ అతిథి శ్రీ కళావేదిక జాతీయ ప్రణాళిక అధికారి టి పార్థసారథి మాట్లాడుతూ జాతీయస్థాయిలో 1509వ కవి సమ్మేళనం నిర్వహించి తెలుగు సాహిత్య చరిత్రలో కత్తిమండ ప్రతాప్ కవులు రచయితలను ప్రోత్సహిస్తూ వెలుగులు నింపుతున్నారని అన్నారు. శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి భూషణం మాట్లాడుతూ కవిత్వం అంటే అక్షరతాండం చేయాలని కవిత్వంలో చెప్పేది బలంగా ఉండాలని అప్పుడే హృదయానికి హత్తుకుంటుందని అన్నారు విశిష్ట అతిథిగా భవాని సాహితి వేదిక కరీంనగర్ అధ్యక్షులు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ మాట్లాడుతూ కవిత ధ్వని పూర్వకంగా ఉండాలని తెలుగు భాష వచన కవిత్వంలో గుబాలిస్తుందని కాలంతో పాటు కవిత్వం మారాలని అందుకు అనుగుణంగా నూతన సాహిత్య సృష్టి అవసరమని అన్నారు తెలుగు కవిత్వానికి వెలుగులు పంచినా మహాకవులు శ్రీ శ్రీ,కాళోజి నారాయణల ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ శతాధికా 159వ కవి సమ్మేళనంలో ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా తెలంగాణ రాష్ట్రాల నుండి నూట యాభై మూడు మంది కవులు తమ కవితల ద్వారా అక్షర విందు చేశారు. కవులందరినీ సూర్యాపేట జిల్లా కమిటీ మరియు జాతీయ కమిటీ ప్రతినిధులు కవులందరినీ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డా.మాడుగుల జార్జి కుమార్, కన్వీనర్ ఎస్ కే హామీద్ ఖాన్ హామీద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు పూసోజు పద్మ,శివరాత్రి వెంకన్న,నల్లగొండ జ్వాల, అర్చన దేవి, విశ్రాంత ఎమ్మార్వో అరుణ్ జ్యోతి, లింగాల శ్రీనివాస్, చిట్యాల ఉపేందర్, వనం మంజు భార్గవి, దురుసోజు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సైనికుడిలా పని చేస్తా ఒక్క అవకాశం ఇవ్వండి



కోరబోయిన గణేష్ప్రొద్దుటూరు గ్రామ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థివలిగొండ డిసెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి ప్రొద్దుటూరు గ్రామ అభివృద్ధి కోసం ఓ సైనికుడిలా పనిచేస్తానని ఒక అవకాశం ఇవ్వాలంటూ గ్రామ ప్రజలు యువతి యువకులు, విద్యావంతులు చేతి వృత్తిదారులు బీఆర్ఎస్ పార్టీ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి కోరబోయిన గణేష్ ఓటర్లను కోరారు. సోమవారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గా ఒక అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అందరి సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. కాబట్టి ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో చేరిక.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 08 డిసెంబర్ 2025.చెన్నారావుపేట మండలం లోని చెరువుకొమ్ము తండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర కుమార్ , బాలు , స్వామి , బోడ శ్రీను , పిల్లలమరి గణేష్ , బోడ ఈర్య లు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, సోమవారం ( 08 డిసెంబర్ , 2025 ) రోజున మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో , బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోడ బద్రు నాయక్ , బోడ పుల్ సింగ్ నాయక్ , మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ , బోడ ఈర్య , రమేష్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కృష్ణ ఇంటి చోరీ మిస్టరీ వీడింది




రూ.8.62 లక్షల విలువైన నగలు%-%నగదు స్వాధీనం ఇద్దరు నిందితులు అరెస్టు%ొ% రిమాండ్‌కు తరలింపు పాత నేరస్తుడిపై పలు కేసులు ు ఏసీపీ లక్ష్మీనారాయణ షాద్ నగర్. డిశంబర్ 8(ప్రజా గొంతుక) షాద్‌నగర్‌లో నమస్తే తెలంగాణ సీనియర్ జర్నలిస్టు కొండే కృష్ణయ్య (కృష్ణ) ఇంట్లో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. విలువ రూ. 8 లక్షల 62 వేల నగలు, నగదు స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి ఒక బైక్, పలు సెల్‌ఫోన్లు కూడా స్వాధీనం చేసినట్టు పోలీసులు వెల్లడించారు.సోమవారం షాద్‌నగర్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ మీడియాకు వివరాలు తెలియజేశారు. ఈ సమావేశంలో సీఐ విజయ్‌కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.డిసెంబర్ 3న మధ్యాహ్నం 2 గంటల సమయంలో తాళం వేసి కృష్ణ, ఆయన భార్య భాగ్యలక్ష్మి చిన్నరేవల్లి గ్రామానికి వెళ్లగా, అప్పుడే గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, నగదు దోచుకెళ్లినట్టు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఏసీపీ వివరించారు.వికారాబాద్ జిల్లా రామయ్యగూడకు చెందిన కావలి సురేందర్ అలియాస్ బుడిగె శ్రీధర్ అలియాస్ ఎల్లయ్య, తాండూరు మండలం నారాయణపూర్‌కు చెందిన కర్నే నర్సింహులు తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నట్టు గుర్తించిన పోలీసులు, ఈ కేసులో కూడా వీరే నిందితులని తెలిపారు.మొత్తం రూ.62,000 నగదు, 3.2 తులాల బంగారు ఆభరణాలు, ఒక నల్లపూసల దండ చోరీ చేసినట్టు వెల్లడించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటుచేయగా, సీఐ విజయ్‌కుమార్, డిఐ వెంకటేశ్వర్లు, డీఎస్ఐ శివారెడ్డి, క్రైమ్ బృందంలోని మోహన్, కరుణాకర్, జాకీర్, రాజు, సంతోష్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్ చాకచక్యంగా పనిచేసి కేసు ఛేదించినట్టు తెలిపారు.అత్యుత్తమంగా పని చేసిన ఈ బృందానికి ఉన్నతాధికారుల ద్వారా రివార్డులు అందజేస్తామని ఏసీపీ వెల్లడించారు.కరుడుగట్టిన నేరస్తుడే%ొ%ప్రధాన నిందితుడు కావలి సురేందర్‌పై ఎల్‌బీ నగర్, మేడిపల్లి, సరూర్‌నగర్, చైతన్యపురి, భువనగిరి, బాలానగర్, చంద్రయన్‌గుట్ట, గద్వాల, విజయనగరం, వికారాబాద్, ఘట్‌కేసర్, సంగారెడ్డి, తిరుపతి, సైదాబాద్ తదితర పోలీస్‌స్టేషన్లలో పలు కేసులు నమోదై ఉన్నాయని ఏసీపీ లక్ష్మీనారాయణ తెలిపారు. ఎన్నోసార్లు జైలుకు వెళ్లి వచ్చిన రికార్డు ఉన్న సురేందర్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారుఎన్నికల వేళ శాంతి భద్రతల నిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ, పోలీసులు వేగంగా కేసు ఛేదించడం ప్రశంసనీయం అని ఏసీపీ పేర్కొన్నారు.



# ఏకగ్రీవంగా గెలిచిన సర్పంచ్ నీ సన్మానించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కొర్పోల్ గ్రామంలో ఏకగ్రీవంగా గెలిచిన బానోత్ అనిత బద్రు నాయక్ ను శాలువాతో సన్మానించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న కొర్పోల్ గ్రామ ప్రజలు యూత్ సభ్యులు మహిళా సంఘాలు అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు ఒక మంచి ఆలోచనతో ముందుకు వచ్చి అందరి అంగీకారం మేరకు గ్రామంలో ఎస్టి మహిళా రిజర్వేషన్ కావడంతో బానోతు అనిత బద్రు నాయక్ ను ఏకగ్రీవంగా సర్పంచిని ఎన్నుకొని గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వచ్చినందుకు శుభాకాంక్షలు తెలిపారు గ్రామంలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో గ్రామ అభివృద్ధికి అందరూ ముందుకు వచ్చినందుకు మీయొక్క అభిప్రాయం మేరకు మీ గ్రామంలో ఉన్న సమస్యలు అతి త్వరలో తీరుతాయని అదేవిధంగా అందరూ ప్రభుత్వంపై నమ్మకం పెట్టుకొని నాపై నమ్మకంతో ఏకగ్రీవానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరి కోరిక మేరకు విడతల వారీగా గ్రామంలో ఉన్న సమస్యలు తీరుతాయని హామీ ఇచ్చారు త్వరలో చిన్న కొర్పోల్ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న బానోత్ అనిత బద్రు నాయక్, ఈ కార్యక్రమంలో చింతల వేణుగోపాల్ , బొడ్డు పెళ్లి యాకయ్య ,గంగపురి చంద్రమౌళి, పబ్బతి సుధాకర్, బత్తిని ఎల్లయ్య, బొడ్డు మొగిలి, ఆత్మకూరి సారంగపాణి, కొయ్యడ రాజు, బొల్లం యాకయ్య, చింతల నవీన్, తోగరు ఆగమల్లు, కాసాని అశోక్ , లింగాల వెంకన్న, తోగరు వెంకటేష్, అన్నే బోయిన రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## బి.ఆర్.ఎస్ పార్టీకి బిగ్ షాక్ కాంగ్రెస్ లో చేరిన
# బీఆర్ఎస్ బలపరిచిన వార్డుసభ్యులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకొత్తగూడెం స్థానిక ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపందుకున్నాయి. భద్రాద్రి జిల్లా చుంచుపల్లిమండలంరామాంజనేయకాలనీ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వార్డు సభ్యులు పోకల శ్రీలత,దారావత్ మంజు,దారావత్ నాగ ప్రతాప్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, కాంగ్రెస్ నాయకులు జెవిఎస్ చౌదరి, ఆళ్ల మురళి,ఊకంటి గోపాల్ రావు,జేబి శౌరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్,గౌస్ మొయినుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 08 డిసెంబర్ 2025.చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అబ్బదాసి భాస్కర్ గారి తల్లి గారైన అబ్బదాసి సుశీల మృతి చెందిన విషయం తెలుసుకొని , అబ్బదాసి లక్ష్మీ గారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి , వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న రెడ్డి. అనంతరం పులయ్యబోడు తండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త భూక్య సూర్య గారి తండ్రి భూక్య బిక్య గారు ఇటీవలే మృతి చెందగా విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించిన మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న రెడ్డి . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న , మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్ , బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ బుర్ర సుదర్శన్ , మాజీ ఎంపిటిసి కేశవరెడ్డి , మాజీ సర్పంచ్ ఆంగోత్ వీరసింగ్ , బోడ సమ్మ నాయక్ , అమృతండ సర్పంచ్ అభ్యర్థిలు బోడ బద్రు , బోడ సంపత్ , గుర్రం రవి , బానోత్ దేవ్ సింగ్ , బండి రమేష్ , మేడి సుధాకర్ , మరాటె గట్టయ్య , బర్ల యాకయ్య , లింగాల సారంగం , మెరుగు నారాయణ , కన్నం సత్య , కొత్తపల్లి కృష్ణ , అజ్మీర బాలాజీ , గ్రామ పార్టీ అజ్మీర బిక్షపతి , భూక్య కిషన్ , అజ్మీర బద్రు , నాయకులు.కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నిజాయితీకి నాంది పలికిన ఆటో డ్రైవర్ శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి: మడికొండ లో ఉదయం ప్రయాణించిన ఆటోలో ప్యాసింజర్ ఒక్క బ్యాగు మర్చిపోవడంతో ఆందోళనకు గురయ్యాడు. అయితే ఆ బ్యాగును గుర్తించిన ఆటోడ్రైవర్ శ్రీనివాస్, ఎలాంటి ఆలస్యం చేయకుండా మడికొండలోని తెలంగాణ ఆటో యూనియన్ అడ్డా వద్దకు తీసుకొచ్చి సంబంధిత ప్యాసింజర్‌కు స్వయంగా అందజేశారు.బ్యాగులో ఉన్న వెయ్యి రూపాయల నగదుతో సహా అన్ని వస్తువులు సురక్షితంగా తిరిగి అందుకోవడంతో ప్యాసింజర్ ఆనందం వ్యక్తం చేశారు. అతని నిజాయితీ, నిబద్ధతను ప్రశంసిస్తూ ఆటోడ్రైవర్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.స్థానికులు కూడా శ్రీనివాస్ నిజాయితీని అభినందిస్తూ మంచి ఉదాహరణగా నిలిచారని ప్రశంసించారు...

# ఆకస్మిక వాహనాల తనిఖీ



ప్రజా గొంతుక భీమారం మండల ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో పోలీసులు వాహనాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ ఆచరణలో ఉన్న సమయంలో ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చూసుకునే చర్యలో భాగంగా ఈరోజు తనిఖీ నిర్వహించినట్లు ఎస్ఐ కే.శ్వేత తెలియజేశారు.

# లీకేజీ కి మరమ్మత్తులు చేపించిన



14వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జీ పంతంగి దశరథ గౌడ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట : జిల్లా కేంద్రం 14వ వార్డు స్నేహ నగర్‌లో అండర్ డ్రైనేజీ పనులు చేయడం వల్ల నల్లా లీకేజీలు అయ్యాయని కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ పంతంగి దశరథకు తెలియజేయడంతో సోమవారం ఆయన సొంత నిధులతో పలు చోట్ల మరమ్మత్తులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ మాజీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్‌ల ఆదేశాల మేరకు వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానన్నారు. నల్లాలు లీకేజీ, రోడ్ల మరమ్మత్తులు చేయించడం పట్ల కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ



బిఆర్ఎస్ సర్పంచి అభ్యర్థిగా కొమ్ము రమేష్ యాదవ్. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 08 డిసెంబర్ 2025. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు , నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ ను ప్రకటించడమైనది. గత రెండు రోజుల క్రితం నిర్వహించిన పార్టీ సమావేశం లో తీసుకున్న ఏకగ్రీవ నిర్ణయం మేరకు సర్పంచ్ అభ్యర్థి గా కొమ్ము రమేష్ యాదవ్ గారిని ప్రకటిస్తున్నాము

ఇట్లు .
సంగని సూరయ్య
బీఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షులు.

# జగిత్యాల జిల్లాలో బుద్దినితో నా ప్రయాణం నాటకం




జగిత్యాల జిల్లా డిసెంబర్ 8 ప్రజా గొంతు న్యూస్ జగిత్యాల జిల్లా ప్రజలకు, అంబేద్కరిస్టులకు, దళిత, బహుజన సమాజానికి శిరస్సువంచి నమస్కారాలతో విన్నవించునది ఏమనగా గ్రేట్ సన్ ఆఫ్ ఇండియా, భారత రత్న డా.బి.ఆర్అంబేద్కర్ జీవితంలోని ముఖ్యమైన ఘట్టం లక్షలాది మందితో బౌద్ధధమ్మ చేయుట, ఆచరించుట. వారి జీవితంలో బౌద్ధం సంఘటనలు, నేపథ్యంపై నాటక రూపంలో సమస్త ప్రజానీకానికి తెలియపరుచుటకుఅభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారి " బుద్దినితో నా ప్రయాణం " తెలుగు నాటకం జగిత్యాల జిల్లా కేంద్రానికి సమీపంలో గల ఏబి కన్వెన్షన్ సెంటర్ ఏసి గొల్లపల్లి రోడ్ నందు తేది. 10 డిసెంబర్ 2025, సాయంత్రం 06 గంటల నుంచి 08 గంటల వరకు నిర్వహించబడును. కావున సమస్త జనులు హాజరవుటకు హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం. కార్యక్రమం నిర్వాహకులు నల్ల శ్యామ్ డిక్కీ జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్, కార్యనిర్వాహక సభ్యుడు, ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్. మొబైల్ నెంబర్99599 48407, 97045 07249

# బిఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీ లోకి వలసలు



ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో సోమవారం రోజున టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారని కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య, నాయకులు వరకాంతం జంగారెడ్డి,మాజీ సర్పంచ్ వరకాల మహేందర్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ వరకాంతం రంగారెడ్డి,సురుగు శ్రీనువాస్ పన్నాల రాజు రెడ్డి లు కాంగ్రెస్ పార్టీలో చేరిన అటో యూనియన్ నాయకులు కోయిగూర రాజేష్,ఎస్ కె హానిఫ్,సుక్క యాదగిరి,గట్టు వీరేష్,ఎస్ కె గాలీబ్ పి జంగయ్య,ఎస్ వినోద్,ఎస్ కే అక్బర్,ఎస్ శివ జె స్వామి లకు కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించటం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గాని ఆదర్శవంతమైన నియోజక వర్గం గా చేయుటకు కంకణ బద్దులై ప్రతి మండలం ప్రతి గ్రామం అభివృద్ధి చేయుటకు నిధులను కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నాడని తెలిపారు.ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిజెపి బిఆర్ఎస్ పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పారీలొకి రావడం జరిగిందని తెలిపారు.దేవలమ్మ నాగవరం గ్రామం అభివృద్ధి శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో మాత్రమే సాధ్యమని అన్నారు. అడిగిన వెంటనే ఏది కాదనకుండ మన గ్రామానికి ఎక్కువ నిధులిస్తూ గ్రామ అభివృద్ధిలో ముందు ఉన్నాడని అన్నారు.కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సురుగు గౌరీ శ్రీనివాస్ ను మరియు వార్డు మెంబర్లను అత్యధిక మెజారీటితో గెలిపించగలరని గ్రామ ప్రజలను,కాంగ్రెస్ పారీ నాయకులను,కార్యకర్తలను కోరారు.దేవలమ్మ నాగవరం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని జంగారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో బొంగు సాయి,బొమ్మ సాలయ్య, ఊదరి రమేష్,సురుగు మల్లెష్,ఎస్ కె జాంగీర్,కొయిగూర బిక్షం, వడ్డేపల్లి పరమేష్,రావుల శ్రీశైలం, నర్సింహా,గట్టువెంకటేశంఆదిములమ్ శ్రీను, బొమ్మ రాములు, గట్టుప్రశాంత్,పవన్,చింతల గణేష్,యాసిన్ బిట్టు రాము తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



వలిగొండ డిసెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి నాపై నమ్మకంతో టీవీ రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని అరూరు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సుక్క ముత్యాలు అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను తొలగించి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సోమవారం రోజు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజలు తమకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి తమను ఆశీర్వదిస్తే గ్రామానికి ప్రభుత్వం నుండి ఎమ్మెల్యే సహకారంతో నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇస్తూ కార్యకర్తలతో గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన మద్యంసీజ్




ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, డిసెంబర్ 08:- వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని మియాపూర్ గ్రామ శివార్లలో ఉన్న సప్తగిరి రైస్ మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యంను పోలీసులు సోమవారం ఉదయం దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని చిన్నంబావి ఎస్సై ఏ. నాగరాజు వెల్లడించారు.ఉదయం అందిన నమ్మదగిన సమాచారంతో, ఎస్సై నాగరాజు తన సిబ్బందితో కలిసి రైస్ మిల్లుపై అకస్మాత్తుగా దాడి చేశారు. తనిఖీ కొనసాగించగా పెద్ద ఎత్తున క్వార్టర్ బాటిళ్లు దొరికాయి. వీటి మొత్తం విలువ రూ. 2,56,608గా అంచనా వేశామని ఎస్సై తెలిపారు.స్వాధీనం చేసుకున్న మద్యం వివరాలు: ఇంపీరియల్ బ్లూ,10 కార్టూన్లు ఒక్కో కార్టూన్ 96 బాటిళ్లు 90 %ఎశ్రీ%, మొత్తం: 86.40 లీటర్లు.ఇంపీరియల్ బ్లూ 05 కార్టూన్లు.ఒక్కో కార్టూన్ 48 బాటిళ్లు 180 మాల్ మొత్తం: 43.20 లీటర్లు మెక్‌డోవెల్స్ %-% 12 కార్టూన్లుఒక్కో కార్టూన్ 48 బాటిళు 180 %ఎశ్రీ%,మొత్తం: 103.68 లీటర్లుమొత్తం స్వాధీనం,27 కార్టూన్లు = 233.28 లీటర్లు అంచనా విలువ: రూ. 2,56,608 మూడో దశ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం నిల్వ ఉంచారనే అనుమానంతో జరిగిన ఈ దాడిలో భారీగా మద్యాన్ని స్వాధీనం చేసుకుని, ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. కానిస్టేబుల్ స్వామి, గౌస్, హోంగార్డు సాయి, పాల్గొన్నారు

# రేసులో కాంగ్రెస్ దే దూకుడు.... నిర్దవెల్లిలో భారీ జనసందడి

ఉంగరం గుర్తుకు ఓటు వేసి భాస్కర్ గౌడ్‌ను గెలిపించండి ు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిషాద్ నగర్. డిశంబర్ 8(ప్రజా గొంతుక) కేశంపేట మండలం నిర్దవెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం సందడిగా సాగింది. కాంగ్రెస్ మద్దతుదారుడు భాస్కర్ గౌడ్‌కు ఉంగరం గుర్తుపై అధిక మెజారిటీతో విజయం సాధింపజేయాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ప్రజలను కోరారు.గ్రామంలో జరిగిన ప్రచార కార్యక్రమానికి మహిళలు, యువత, కార్యకర్తలు భారీ ఎత్తున తరలి రావడంతో ప్రాంతం ఉత్సాహభరితంగా మారింది.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రతాప్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే తమ పార్టీ లక్ష్యమని, పేదల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.అధికారంలోకి వచ్చిన రెండు ఏళ్లలో కాంగ్రెస్ ఎన్నడూ లేని విధంగా పల్లెసీమల్లో పురోగతి సాధించిందని అన్నారు. గ్రామానికి మరింత అభివృద్ధి చేకూరాలంటే భాస్కర్ గౌడ్‌ను గెలిపించి కాంగ్రెస్‌ను రేసులో ముందంజలో ఉంచాలని విజ్ఞప్తి చేశారు.ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక కార్యకర్తలు, గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.






# శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి25 ( పంచవింశతి ) మండల పూజ మహొత్సవ ఆహ్వానం రజతోత్సవ సిల్వర్ జూబ్లీ వేడుకలు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) పంబ ఆరాట్ మహొత్సవ మహా అన్నదాన దాతగా నర్సంపేట మాజీ శాసన సభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొనున్నారు. తేదీ : 09 డిసెంబర్ , 2025 రోజున , ఉదయం 8 : 00 గంటలకు అయ్యప్ప స్వామి వారి టెంపుల్ , నర్సంపేట నుండి ప్రారంభ%శీ%. నర్సంపేట నుండి మాదన్నపేట చెరువు వరకు ఈ పంబ ఆరటూ కార్యక్రమం కొనసాగుతుంది.ఈ కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ అయ్యప్ప స్వాములు , భక్తులు భక్తులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా కోరుచున్నాము.



# మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదిస్తూ గెలిపించండి

ఒక్క అవకాశం ఇవ్వండి ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసి చూపిస్తా. సర్పంచ్ అభ్యర్థి చిట్టెల లక్ష్మీ. కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని చాపల గూడెం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చిట్టెల లక్ష్మీని ఆదరించి ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదిస్తూ ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపించాలని కోరినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ నా అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మిమ్మల్ని వేడుకుంటున్నాని అన్నారు.ప్రతి ఇంటి నుంచి నన్ను మీరు ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనించే విధంగా స్థానిక గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు.గతం కంటే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.తమ అమూల్య మైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు.మీ యొక్క ఆశీర్వాదంతో ప్రజా సేవకురాలిగా పనిచేస్తానని ప్రజలను కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా   చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం09 డిసెంబర్2025



## బాబు వైద్య ఖర్చులకోసం మీ వంతు ఆర్థిక సాయం

జగిత్యాల జిల్లా డిసెంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల నికి చెందిన ఆర్టిస్ట్ వేములవాడ నరేష్ కుమారుడు ఆనారోగ్యంతో జగిత్యాల లోని సాయిరాం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు జగిత్యాలలో నయం కాకపోవడంతో మేరుగైన వైద్యం అందించాలని లేదంటే ప్రాణానికి ప్రమాదమని వైద్యులు తెలిపి వైద్యం కోసం హైదరాబాద్ లేదా వరంగల్ తరలించాలని డాక్టర్లు సూచించారు కానీ ఆర్థిక సమస్యలు దృష్ట్యా జగిత్యాల లోనే చికిత్స అందించాలని డాక్టర్ను తండ్రి నరేష్ వేడుకున్నాడు. బాబు చికిత్స కోసం మానవతవాదులు ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాడు పోన్/జి పే నెంబర్ 9908463251

## సర్పంచి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం



పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్:వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి గ్రామంలో కష్టపడి పనిచేయాల్సిన అవసరాన్ని పార్టీ శ్రేణులకు సూచించారని కర్రే భరత్ కుమార్ బ్లాక్ బి అధ్యక్షులు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్థాయిలో కాంగ్రెస్ శక్తి మరింత బలోపేతం కావాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే మండల అధ్యక్షులు,కార్యకర్తలకు ముఖ్య సూచనలు చేశారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరేలా కృషి చేయాలి.ప్రజలతో మమేకమై పార్టీ అభ్యర్థులను గెలిపించాలి.ఐక్యతతో ముందుకు సాగితే కాంగ్రెస్ విజయం ఖాయమని నమ్మకం వ్యక్తం చేశారు.ప్రజల విశ్వాసమే పార్టీ బలం.గెలుపే మన లక్ష్యమని హితవు పలికారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించేలా వికారాబాద్ జిల్లాలోని ప్రతి ఒక్క మండల అధ్యక్షులు,ప్రతి కార్యకర్త తన వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.



## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

–కాపుల కనపర్తి గ్రామ బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థి తుల్లా అనూష ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి (గ్యాదే నవీన్):వరంగల్ జిల్లా,సంగెమ్ మండలం,కాపుల కనపర్తి గ్రామ బిజెపి పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తుల్లా అనూష పోటీలో ఉన్నారు.మార్పు జరగాలంటే మార్పు అనే మార్గం వైపు అడుగు వేస్తున్న పట్టుదల ఉన్న నాయకులకి అవకాశం ఇవ్వండి.పాలకురాలు కాదు మీ సేవకురాలిగా పని చేస్తా,గ్రామ భవిష్యత్తు మన గ్రామ ప్రజల చేతుల్లోనే ఉంది.ఎస్సీ బిడ్డగా ఆశీర్వదించండి.గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా,పత్రికా ప్రకటనలో సర్పంచ్ అభ్యర్థి తుల్లా అనూష మాట్లాడుతూ...పరకాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ కాళి ప్రసాద్,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దీవెనలతో గెలుస్తా అని ధీమా వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు చదువుకున్న యువతిని ఆశీర్వదిస్తారని నమ్మకం ఉంది.అవకాశం ఇచ్చి ఆదరించండి అన్ని విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం.ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుండే ఈశ్వరయ్యని గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం



మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 08:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ మాజీ అధ్యక్షులు. మాజీ సర్పంచ్ కావలి దశరథ మాట్లాడుతూ... గతంలో అభివృద్ధి అంటే ఏందో చేసి చూపించాం.. ఇప్పుడు కుండే ఈశ్వరయ్యని గెలిపించండి గ్రామ అభివృద్ధిని చేసుకుందామంటూ.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు.. గ్రామపంచాయతీ ఆఫీస్ తో పాటు గ్రామంలో 69 బోర్లకు గాను.. 59 బోర్లులలో నీళ్లు రావడం జరిగింది అదేవిధంగా ఏ కాలనీ అని చూడకుండా ప్రతి గల్లి గల్లి కి సిసి రోడ్లు మరియు గ్రామ దేవతల మందిరాలు, పీర్ల కోటాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, అంతేకాకుండా కులమతాలకు అతీతంగా.. 60 గజాల ప్లాటు పట్టాలు అందజేయడం జరిగింది ఇప్పటివరకు దానిపై ఎవరు కూడా స్పందించలేదు.. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది ప్రతి పేదవాడికి 60 గజాల ప్లాటు వచ్చే విధంగా చూస్తాం ఇప్పటివరకు 50 కి పైగా ఇందిరమ్మ ఇల్లు గ్రామంలో ఇప్పించడం జరిగింది ఇంకా ముందుకు వచ్చి మేము కట్టుకుంటామంటే 150 ఇండ్లు కట్టుకునే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే ఇండ్లు మంజూరు చేయిస్తాను.. నేను మాటలతో చెప్పే వ్యక్తిని కాదు పని ఏంటో చేసి చూపిస్తాను అని మాజీ సర్పంచ్ కావలి దశరథ తెలియజేస్తూ.. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుండే ఈశ్వరయ్యని గెలిపించవలసిందిగా గ్రామ ప్రజలందరికీ విజ్ఞప్తి చేయడం జరిగింది



## రసవత్తరంగా ఎన్నికల పోరు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రామాజీపేట గ్రామంలో ఎన్నికల పోరు రసవత్తరంగా సాగుతోంది. సర్పంచి అభ్యర్థులు ఐదుగురు పోటీపడుతుండగా, ప్రధానంగా ముగ్గురి మధ్యనే పోటీ ఉంటుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సర్పంచ్ పీఠం దక్కకపోతోనేం? ఉప సర్పంచ్ పదవి ఉందిగా!! 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామాల్లో ఉప సర్పంచ్ కి జాయింట్ చెక్ పవర్ ఇవ్వడంతో ఆ పదవి కీలకంగా మారింది. ఎన్నికల్లో రిజర్వేషన్లు అనుకూలంగా రానిచోట్ల నాయకులు వ్యూహం మార్చారు. సర్పంచి కాకపోయినా చెక్ పవర్ ఉన్న ఉపసర్పంచి పదవి అయినా దక్కించుకోవాలని పథకాలు రచించుకుంటున్నారు ఉప సర్పంచ్ కావాలంటే వార్డు సభ్యులే కీలకంగానున్నారు. దీంతో చెప్పిన మాట వినే వారితోనే నామినేషన్ వేయించారని గ్రామస్తులు గుసగుసలు పెట్టుకుంటున్నారు. వారికి అవసరమైన నామ పత్రాలు పన్నులు చెల్లింపు దృవపత్రాలు తీసుకోవడం వంటి పనులన్నీ ఆ నాయకులు చూసుకుంటున్నారు.



## ఒక్కసారి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

–కేశవపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పిడిశెట్టి రాజు ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి (గ్యాదే నవీన్):కేశవపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పీడిశెట్టి రాజు పోటీలో ఉన్నారు.మార్పు జరగాలంటే మార్పు అనే మార్గం వైపు అడుగు వేస్తున్న పట్టుదల ఉన్న నాయకులకి అవకాశం ఇవ్వండి.పాలకులు కాదు మీ సేవకుడిగా పని చేస్తా,గ్రామ భవిష్యత్తు మన గ్రామ ప్రజల చేతుల్లోనే ఉంది.మీ బిడ్డగా ఆశీర్వదించండి.గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా,పత్రికా ప్రకటనలో సర్పంచ్ అభ్యర్థి పిడిశెట్టి రాజు మాట్లాడుతూ...కేశవపూర్ గ్రామ ప్రజల దీవెనలతో గెలుస్తా అని ధీమా వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తారని నమ్మకం ఉంది.అవకాశం ఇచ్చి ఆదరించండి అన్ని విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యూత్ నాయకులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామ ప్రజలకు ఒప్పంద పత్రం వ్రాసి ఇచ్చిన స్వతంత్ర అభ్యర్థి

ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా జింకల క్రిష్ణముధిరాజ్ పోటీ చేస్తున్నారు. క్రిష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధికి ముందుంటానని అన్ని రకాలుగా గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడతానని తెలియజేశారు వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు గ్రామ శ్రేయస్సు కొరకు గ్రామ ప్రజలకు ఒక ఒప్పంద పత్రాన్ని రాసి ఇవ్వడం జరిగింది. గ్రామ ప్రజలకు ఒప్పంద పత్రంలో గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని మరియు గ్రామ పరిపాలన కార్యక్రమాలలో ఎటువంటి లోటుపాటు లేకుండా ఎటువంటి అవినీతి జరగకుండా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు.హామీ ఇస్తూ గ్రామ ప్రజలకు ఒక ఒప్పంద పత్రాన్ని రాసి ఇవ్వడం జరిగింద. గ్రామ ప్రజలందరూ కూడా ఒప్పంద పత్రం మీద చర్చ కొనసాగిస్తున్నారని తెలియజేశారు ఎవరు కూడా స్థానిక సంస్థల ఎన్నికలలో ఒప్పంద పత్రం రాసి ఇచ్చిన సంఘటనలేదని మొదటిసారిగా దండు మల్కాపురంలో స్వతంత్ర అభ్యర్థి జింకల క్రిష్ణముదిరాజ్ గ్రామ అభివృద్ధి కొరకు అన్ని రకాలుగా సహకరిస్తానని ఒక ఒప్పంద పత్రం వ్రాసి ఇవ్వడం సంచలనంగా మారిందని ఇది ఒక చర్చకు దారి తీస్తుందని గ్రామ ప్రజలు అంటున్నారు.



## సర్పంచిగాఆశీర్వధించిగెలిపించండి

జగిత్యాల జిల్లా డిసెంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దమ్మన్నపేట గ్రామ పంచాయతీ ఎన్నికలలో గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ప్రజలు నన్ను ఆదరించి ఆశీర్వదించాలని బొల్లిశెట్టి లక్మన్ అన్నారు.ప్రతి ఇంటికి ఒక పెద్ద కొడుకుగా ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో పయనించే విధంగా ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.గత పాలనలో జరుగని అభివృద్ధిని నేను చేసి చూపిస్తానని అన్నారు.గ్రామ ప్రజలు తమ అమూల్య మైన ఓటు నాకు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ప్రజా సేవకునిగా పనిచేస్తానని ప్రజలను కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఘనంగా పాస్టర్ అసోసియేషన్ క్రిస్మస్ వేడుకలు...

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:08నల్లగొండ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్స్ ఫ్యామిలీస్ క్రిస్మస్ వేడుకలు సోమవారం హైదరాబాద్ రోడ్ లోని న్యూ లైఫ్ ఆగపే చర్చిలోరెవరెండ్ కన్నా డేవిడ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంను పురస్కరించిబిషప్ సమర్పణ కుమార్ గారు వాక్య సందేశం అందించారుక్రిస్టమస్ యావత్ ప్రపంచ దేశాలు జరుపుకునే పండుగ అని సర్వలోక పాప పరిహార్థమై యేసు ప్రభువు లోకరక్షకుడిగా వచ్చారని బైబిల్ బోధిస్తూనాది అని చెప్పారు .నల్లగొండ పాస్టర్ అసోసియేషన్ పాస్టర్లు వారి కుటుంబాలుగా కూడుకుని క్రిస్టమస్ సంబరాలు జరుపుకున్నారు, చిన్నపిల్లలు నృత్యాలు పెద్దలు స్కిట్స్ వేసారు. పాస్టర్ల కుటుంబ సభ్యులు కలుసుకొని క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు అనంతరం పాటలు పాడుతూ క్రోవతులు వెలిగించి కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ సుధీర్ కుమార్, రెవరెండ్ కన్నా డేవిడ్, రేవరేండ్ కట్ట మోజెస్, రేవు ప్రసాద్, జాన్ శాస్త్రి, రెవరెండ్ లాజరస్, జి సాల్మన్, ఐజాక్ రాము, బిషప్ ఝాన్సీ రాణి, జయ చందర్, దీవెన, ప్రసన్న, రూతు, కృప తదితరులు పాల్గొన్నారు

# ప్రజల సంక్షేమం నా ధ్యేయం

## జోరందుకున్న శ్రావణ్ కుమార్ ప్రచారం

ప్రజాగొంతుక న్యూస్ దుగ్గొండి దుగ్గొండి మండలం బంధం పల్లి గ్రామంలో బి ఆర్ ఎ స్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రావణ్ కుమార్ ప్రచారం ముమ్మరంగా సాగుతోంది ప్రచారంలో భాగంగా ప్రతి ఇంట్లో ఉన్న ఓటర్ అభ్యర్థులను నా గుర్తు ఉంగరం అని ప్రతి గడప కు తెలియజేస్తూ అదే విధంగా యువత కూడా ఆలోచన చెయ్యాలని బి ఆర్ ఎ స్ అభ్యర్థి శ్రావణ్ కుమార్ కోరారు మర్చిపోకుండా నన్ను గెలిపిస్తే ఊరిలో ఉన్న ప్రతి సమస్య కిపరిస్కారంలో ముందుండి నడిపించే బాధ్యత ఇవ్వాలని అలాగే భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు, మీ ఊరి బిడ్డగా అందరూ నన్ను ఆశీర్వదించండి అండగా ఉంటానన్నారు గ్రామ సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు







# పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛ వాతవరణంలో సాగేందుకోసం జగిత్యాల జిల్లా ఐపీఎస్ అశోక్ కుమార్, ఎస్పీ, ఆదేశాల మేరకు రఘు చందర్, డి ఎస్ పి పర్యవేక్షణలో, సీ ఐ సుధాకర్, సూచనల మేరకు రాయికల్ ఎస్సై ఆధ్వర్యంలో, జగిత్యాల రూరల్ ఎస్ ఐ ఉమాసాగర్, సారంగాపూర్ ఎస్ ఐ మరియు 50 మంది సిబ్బంది తో మండలంలోని భూపతిపూర్, రామాజీపేట్ మరియు అల్లిపూర్ గ్రామంలోని ప్రధాన కూడళ్ళు మరియు పోలింగ్ కేంద్రాలలో విస్తృతంగా లిఫ్లాగ్ మార్చ్లి నిర్వహించి ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించారు. ఈ సందర్భంగా రాయికల్ ఎస్సై శ్రీ సుధీర్ రావు మాట్లాడుతూ–"గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా శాంతియుత వాతావరణంలో జరగడానికి అన్ని బందోబస్తు విధులు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాము, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అందరూ స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని, ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినా, సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఏర్పడిన డయిల్ 100 కి ఫోన్ చేయగలరని తెలిపినారు .అలాగే ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.



# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన జింకల కృష్ణ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్:(చౌటుప్పల్) తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్నను మర్యాదపూర్వకంగా కలిసిన చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి జింకల కృష్ణ ముదిరాజ్. వారు మాట్లాడుతూ బీసీ రాజాధికారం కోసం విశేషమైన కృషి చేస్తున్న తీర్మానం మల్లన్నను కలిసిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాకు మద్దతు ఇవ్వాలని కోరారు. దీనికి మల్లన్న తప్పకుండా నీ గెలుపు కోసం మీ గ్రామంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొని బీసీల రాజ్యాధికారం అనే విషయాల మీద ప్రజలకు అనేక విషయాలు మీద అవగాహన కల్పించి మీ గెలుపు అయ్యే విధంగా నేను చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కృష్ణ ముదిరాజ్ తెలియజేశారు. కృష్ణ ముదిరాజ్ ను సాలువాతో సత్కరించిన మల్లన్న,మల్లన్నకు కృతజ్ఞతలు తెలియజేసిన కృష్ణ ముదిరాజ్




# దేవుడు జన్మనిస్తాడు రక్తదాత పునర్జన్మనిస్తాడు..

ఫ్రెండ్స్ ఫౌండేషన్ టీం... మిర్యాలగూడ నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:08 నల్గొండ జిల్లా మిర్యాలగూడ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్యోతి హాస్పిటల్ లో సైదమ్మ అనే పేషెంట్ కు గర్భసంచి ఆపరేషన్ కొరకు బి పాజిటివ్ రక్తం ఎమర్జెన్సీ కాగా బ్లడ్ బ్యాంకు వాళ్ళు నాకు తెలియజేసిన వెంటనే చిల్లాపురం గ్రామానికి చెందిన మచ్చ శ్రీనివాస్ అన్న కి ఫోన్ వెంటనే వచ్చి రక్తం ఇవ్వడం జరిగింది హృదయపూర్వక ధన్యవాదములు అన్నకి ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి రక్తదానం చేయండి వారి ప్రాణాలను కాపాడండి

## చెన్నారావుపేట మేజర్ గ్రామపంచాయతీ బీ ఆర్ ఎస్

# అభ్యర్థిగా యువ నాయకులు కంది శ్వేత - కృష్ణ చైతన్య రెడ్డి.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి (ప్రజా గొంతుక న్యూస్) , 08 డిసెంబర్ 2025.నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు , చెన్నారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గా బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కంది శ్వేత - కృష్ణ చైతన్య రెడ్డి ని ప్రకటించడమైనది. పార్టీ సమావేశం లో తీసుకున్న ఏకగ్రీవ నిర్ణయం మేరకు చెన్నారావుపేట సర్పంచ్ అభ్యర్థి గా కంది శ్వేత - కృష్ణ చైతన్య రెడ్డి ప్రకటిస్తున్నాము.

ఇట్లు మీ బాల్నే వెంకన్న. మండల పార్టీ అధ్యక్షుడు చెన్నారావుపేట మండలం. బిమండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్.

## గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా

# స్వేచ్ఛాయుత వాతావరణం లో సాగాలి :ఎస్సై సుదీర్ రావు





ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ ప్రతినిధి/ రమాపతి రావు గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛ వాతవరణంలో సాగడం కోసం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు డీఎస్పీ రఘు చందర్ పర్యవేక్షణలో, సీఐ సుధాకర్ సూచనల మేరకు రాయికల్ ఎస్సై ఆధ్వర్యంలో, జగిత్యాల రూరల్ ఎస్ ఐ ఉమాసాగర్, సారంగాపూర్ ఎస్ ఐ మరియు 50 మంది సిబ్బంది తో భూపతిపూర్, రామాజీపేట్ మరియు అల్లిపూర్ గ్రామంలోని ప్రధాన కూడళ్ళు మరియు పోలింగ్ కేంద్రాలలో విస్తృతంగా లిఫ్లాగ్ మార్చ్లి నిర్వహించి ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించారు. ఈ సందర్భంగా రాయికల్ ఎస్సై శ్రీ సుధీర్ రావు మాట్లాడుతూ"గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తిగా శాంతియుత వాతావరణంలో జరగడానికి అన్ని బందోబస్తు విధులు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నాము, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అందరూ స్వచ్ఛందంగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినా, సామాన్య ప్రజలకు ఇబ్బందులు ఏర్పడిన డయిల్ 100 కి. ఫోన్ చేయగలరని తెలిపినారు .అలాగే ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# సర్పంచ్ లను గెలిపించే బాధ్యత మీది అభివృద్ధి చేసే బాధ్యత నాది



కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ '(చౌటుప్పల్) మునుగోడు మండలంలోని సింగారం, ఊకొండి, పులిపలుపుల, కొరటికల్ గ్రామాలలో గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార సరళని పరిశీలించి ఆయా గ్రామాల ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు ప్రజలతో మమేకమయ్యారు మునుగోడు శాసనసభలు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థుల గుర్తులపై ఓటేసి గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందించాలని గ్రామస్తులను కోరారు మొదట సింగారం గ్రామానికి చేరుకుని గ్రామాల్లో ఉన్న చిన్న చిన్న సమస్యలను త్వరలోనే అభివృద్ధి చేస్తామని గ్రామంలోని ప్రధాన రోడ్డు వెడల్పు నిర్మాణం చేపడతామన్నారు. అనంతరం ఊకొండి గ్రామానికి చేరుకొని గత పది సంవత్సరాల కాలంలో రేషన్ కార్డులు కూడా గత ప్రభుత్వాలు ఇవ్వలేకపోయామని ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. గతంలో రేషన్ బియ్యం తినలేక అమ్ముకునే వారిని ఇప్పుడు ప్రతి ఒక్కరూ రేషన్ ద్వారా ఇచ్చే సన్నబియ్యాన్ని వండుకొని తింటున్నారని గుర్తు చేశారు.. ఉకొండి నుండి తాళ్ల వెల్లంల వరకు రోడ్డు వెడల్పు పనులు చేపడతామని, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి నీటి ని తీసుకొచ్చే కాల్వ పనులు కూడా పూర్తి చేస్తామన్నారుపులిపలుపుల పాఠశాలలో నలుగురు విద్యా వాలంటీర్లకు సొంతంగా 40000 రూపాయలు ప్రతినెల అందిస్తున్నాను పులిపలుపుల గ్రామానికి నాకు ఆత్మీయ అనుబంధం ఎక్కువని, పులిపలుపుల పాఠశాలలో నలుగురు విద్య వాలంటీర్లకు ప్రతినెల 40 వేల రూపాయల వేతనం సొంతంగా ఇస్తున్నానని ఈ గ్రామంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడిని నిర్మించి ఏ ఒక్కరు కూడా ప్రైవేట్ పాఠశాలకు వెళ్లకుండా చేస్తానన్నారు... బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుండి తన సొంత డబ్బులతో కాల్వ తవ్వించి పులిపలుపుల చెరువులోకి నీటిని తరలించామన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే గ్రామం అభివృద్ధి చెందడం తో పాటు పులిపలుపుల గ్రామస్తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాని రోడ్లు మునుగోడు నియోజకవర్గానికి వచ్చాయి ఈ రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాని రోడ్లు మునుగోడు నియోజకవర్గానికి తీసుకొచ్చానని, రాబోయే రోజుల్లో గ్రామాలలో కరెంటు సమస్యలు ఉండకుండా అదనంగా 24 సబ్ స్టేషన్ లను మంజూరు చేయించాను అన్నారు.. కొరటికల్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో జాబితా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని తను బలపరిచిన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపించండి అని కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం09 డిసెంబర్2025

## ఇంటింటికి ప్రచారంలో పుర్మ భార్గవి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పుర్మ భార్గవి దయాకర్ రెడ్డి ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు వచ్చిన కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా చూస్తామని, ప్రజా క్షేమమే తమ లక్ష్యమని అన్నారు. గ్రామంలో ఉన్న అన్ని సమస్యలు పరిష్కరించి పేద ప్రజలు సంతోషంతో బ్రతకడమే తమకు అసలైన ఆనందమని అప్పుడు మాత్రమే అందరూ ఆర్థికంగా ఎదిగి గ్రామం మండలం జిల్లా రాష్ట్రం దేశం అభివృద్ధి చెందినట్టు అని ఆ బాధ్యత తమకు ఓటు వేసి గెలిపించి ప్రజలు అప్పగిస్తే  అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గణపురం నాగేష్, వల్లాల సత్యనారాయణ, గంగారబోయిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





## ఏకగ్రీవంగా ఎన్నికైనా సర్పంచ్ గంజి వనజ కృష్ణ కు శుభాకాంక్షలు

ఆకుల ఇంద్రసేనారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) చౌటుప్పల మండలం ఎల్లంబావి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంజి వనజ కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికైన గంజి వనజ కృష్ణ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకులు ఇంద్రసేనారెడ్డి. ఈ నియమకానికి కృషి చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామ ప్రజలకు అందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేసినఆకుల ఇంద్రసేనారెడ్డి

## చెరుకూరులో ఘోర రోడ్డు ప్రమాదం ఒకరు మృతి




వెంకటాపురం నవంబర్ 8 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా, వాజేడు మండలం, ఏటూర్ నాగారం నుండి చత్తీస్గఢ్ కెళ్లే నేషనల్ రహదారిపై చెరుకూరు సమీపంలో టాటా ఇంట్రా వి90 వాహనం ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా కొట్టడంతో గుంది సాంబశివరావు (40)అనే వ్యక్తి ద్విచక్ర వాహనం నుండి తారు రోడ్డుకి బలంగా తగలడంతో కాళ్లు చేతులు విరిగిపోయాయి. సాంబశివరావుకి తీవ్రమైన గాయాలు కావటంతో రక్తస్రావం ఎక్కువ కావడం వల్ల సాంబశివరావు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పెద్ద గొల్లగూడెం వాసిగా స్థానికులు చెప్తున్నారు. పోలీసులు వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు విచారణలో  ఇంకా తెలియాల్సి ఉంది.

## ప్రజల సేవకుడిని అవుతా... ఆశీర్వదించండి





ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొయ్యడి శ్రీనివాస్ ప్రచారంలో భాగంగా ప్రతి గడపగడపకి ప్రచారం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కోయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో తిరుగుతున్న సమయంలో ఉన్న సమస్యలు ప్రజలు తనకు తెలియజేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ప్రభుత్వ దృష్టికి ప్రతి సమస్యను తీసుకువెళ్లి పరిష్కారానికి మార్గం చూపుతానని, ప్రజలు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ప్రజల బలం ఆశీర్వాదంతోనే గెలుపు సాధ్యమని అన్నారు. గెలిచిన తర్వాత ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా ముందుండి ప్రజా సేవకుడిగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు వచ్చిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి, ఈ ఒక్క అవకాశాన్ని కల్పించాలని ప్రజలను వేడుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు అక్కిరెడ్డి శ్రీధర్, పోతుల రాములు, నల్ల మహేందర్, శ్రీపతి అనిల్, కోక్కలకొండ బాబు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిక్షణం గ్రామం కోసం పనిచేస్తా...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజల ఆశీర్వాదంతో ఓటు వేసి గెలిపిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి తీరుతామని పసుల మేఘమాల రాములు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటేయాలని, ప్రతి క్షణం తమ సొంత ఇంటి ఆడబిడ్డల అండగా ఉంటానని పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆమె ప్రచారంలో దూసుకెళుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించాలని, ప్రతిక్షణం ఊరికి అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఊరిలో ఏ సమస్య వచ్చినా సొంత ఇంటి ఆడబిడ్డలా, సైనికురాలిగా ముందుంటానని ఆమె ప్రతిజ్ఞ చేశారు. గుత్తి సిద్ధిరాములు, అంబాల ఆగయ్య, శ్రీనివాస్ రెడ్డి, కర్రె నరేష్, మహేందర్, కొంక కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో ముందంజలో ఉన్న జంగిటి సంగీత విద్యనాథ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం మండలంలోని, పడమటి కేశపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జంగిటి సంగీత విద్యానాథ్ ముమ్మరంగా గడపగడపకు ప్రచారం కొనసాగిస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో మమేకమవుతున్న ఆమెకు భారీగా ఆదరణ లభిస్తోంది. ఈ సందర్భంగా సంగీత విద్యానాథ్ మాట్లాడుతూ మమ్మల్ని భారీ మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో గ్రామంలోనే చేసి చూపిస్తాం. సంపాదించడానికి కాదు గ్రామాభివృద్ధి కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టాముఅని తెలిపారు.తమ కుటుంబం గత 10 సంవత్సరాలుగా గ్రామ సర్పంచ్ బాధ్యతలు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించిందని, ఆ అనుభవంతోనే ప్రజా సేవను మరింత విస్తరించడానికి రాజకీయ ప్రవేశం చేశామని చెప్పారు. గత దశాబ్దకాలంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రచారంలో పాల్గొన్న ప్రతి గడప వద్ద ప్రజలు తమను బ్రహ్మరథం పట్టడం విశేషమని, ఆ ప్రేమను అభివృద్ధితో చెల్లిస్తామని సంగీత విద్యానాథ్ పేర్కొన్నారు.



## అభివృద్ధితో గ్రామం రూపురేఖలు మార్చేద్దాం...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని ఇవ్వండి అని విఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోడుగు రేణుక కమలకర్ అన్నారు. వారి కత్తెర గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు తమ అభ్యర్థన వ్యక్తం చేశారు. ప్రజాసేవ కోసం నిత్యం మీలో కలిసి ఉన్నామని, ప్రతి కుటుంబ ఆపదలో మీకు అండగా కొనసాగామని, గ్రామ ప్రజల సమస్యను నా సమస్య భావించి మీకు చేదోడుగా ఉన్నామని పేర్కొన్నారు.ప్రజలకు ఎలాంటి సహాయం చేయడం కోసమైనా ముందంజలో ఉన్నామని, గత కొంతకాలంగా గ్రామంలో ఎవరికీ ఎలాంటి సహాయం కావాలన్నా ముందుండి చేశామని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా సేవలో మీకోసం పనిచేశామన్నారు.ఏలాంటి పక్షపాతానికి లోనవ్వకుండా, గ్రామానికి సర్పంచిగా గెలిపించి గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసి గ్రామ రూపులేఖలు మార్చే అవకాశం ఇవ్వాలని, కత్తెర గుర్తుకి ఓటు వేసి గెలిపించగలరని కోరారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేద్దాం

### ప్రచారంలో దూసుకుపోతున్న పేర బోయిన కళ్యాణి..



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ, సిపిఎం పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పెరబోయిన కళ్యాణి పరుశురాములు ఇంటింటికి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజలు స్వాగతం పలుకుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు తమ బాధ్యతగా తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో కావలసిన పంచాయతీ భవన్ , బస్టాండు, సిసి రోడ్లు, విద్యుత్ తీగల తొలగింపు, నీటి సౌకర్యం, ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని అన్నారు. వారికి కేటాయించిన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.